ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
ఆదివారం 29 జూన్ 2025



ఉష్ణోగ్రత (అంచనా)

29-6-2025	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	35	27
తెనాలి	36	27
నరసరావుపేట	36	27
బాపట్ల	36	28
రెంటచింతల	36	27
చీరాల	36	28

ఆటోనగర్ అడియాసేనా?

- ఏళ్లుగా ఎన్నికల హామీలకే పరిమితం
- పలు పట్టణాల్లో రోడ్ల పక్కనే దుకాణాలు
- మెకానిక్‌లకు కలగానే ఆటోనగర్ల ఏర్పాటు

వేగవంతమైన నేటి జీవనంలో కూలి నుంచి ఉద్యోగి, వ్యాపారుల వరకు అందరికీ వాహనం తప్పనిసరైంది. అలాంటి వాహనం ఆగిపోతే వారి గమనం నిలిచిపోతోంది. ఈ పరిస్థితుల్లో వాహన దారులందరికీ మెకానిక్‌ల అవసరాలు పెరిగి పోయాయి. అయితే వారు ఎక్కడంటే అక్కడ ఎండ కు ఎండుతూ.. వానకు తడుస్తూ.. రోడ్ల పక్కన, చెట్ల కింద అవస్థలు పడుతూ వాహనదారుల అవసరాలు తీరుస్తుంటారు. ఇంతటి ముఖ్యమైన మెకానిక్‌లకు ఆశ్రయం కల్పించేలా ప్రతీ మున్సి పల్ పట్టణంలో ఆటోనగర్‌ను ఏర్పాటు చేయా లనేది ఏళ్లుగా డిమాండ్లు ఉన్నాయి. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో ఆటోనగర్‌ల ఏర్పాటు అడియాసగానే మారింది. ఆటో నగర్ ఏర్పాటు చేస్తారు.. తమ ఇబ్బందులు తీరుతాయి.. అని ఆశల్లో ఉన్న మెకానిక్‌ల కల కలగానే మిగిలిపోయింది. ఇక నేతల ఎన్నికల ప్రచారాల్లో ఆటోనగర్ అనేది ఒక హామీగా మారింది. ప్రభుత్వాలు మారుతున్నా ఆటోనగర్‌ల ఏర్పాటు ఏ మాత్రం ముందుకు సాగడంలేదు.



వినుకొండ చెక్‌పోస్టు సెంటర్‌లో ఇలా..

వినుకొండ: ఆటోనగర్ కోసం పసుపులేరు బ్రిడ్జిని ఆను కుని ఐదు ఎకరాల స్థలం కేటాయించి హద్దులు ఏర్పాటు చేశారు. ఎన్నికలకు ముందు హడావుడిగా 2023లో బొల్లా బ్రహ్మనాయుడు మంజూరు చేయించారు. వర్షాల వల్ల ఈ స్థలం ముంపునకు గురైంది. పైగా ఆ భూమి రికార్డులు సక్రమంగా లేకపోవడంతో.. ఆటోనగర్ ఏర్పాటు ముందుకు సాగలేదు. ఎమ్మెల్యే జీవీ పసుపులేరు బ్రిడ్జి వద్ద జడ్పీకి చెందిన 12 ఎకరాల భూమిని పరిశీలించి ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.



చిలకలూరిపేట ఆటోనగర్‌లో మెయిన్ రోడ్డు

చిలకలూరిపేట: స్థానిక కోటప్పకొండ రోడ్డులో పోత వరం వద్ద 42 ఎకరాల్లో ఆటోనగర్‌ను ఏర్పాటు చేసి రూ.11.50 కోట్లతో రోడ్లు, విద్యుత్, కాల్వల నిర్మాణం చేశా రు. 350 మంది దరఖాస్తు చేసుకోగా 90 మందికి ప్లాట్ల కేటాయించారు. అయితే పట్టణం నుంచి అక్కడకు ఎవ రూ వెళ్లలేదు. వైసీపీ హయాంలో ఆటోనగర్ ప్లాట్లలోని మట్టిని అక్రమార్కులు తవ్వుకుని తరలించారు. ఆ గుంతలను పూడ్చుకోవడానికి అదనపు ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకొంది.



రేపల్లె : జెండాచెట్టుసమీపంలో ప్రధానరోడ్డు పక్కనే ఆటోలు



నరసరావుపేట: కర్నూలు రహదారి పక్కనే..



నరసరావుపేటలో కర్నూలు జాతీయ రహదారి పక్కన వాహన మరమ్మతులు

నరసరావుపేట: నరసరావుపేటలో ఆటోనగర్ ఏర్పా టు 1985 నుంచి కాగితాల్లోనే ఉంది. వైసీపీ హయాంలో చిలక లూరిపేట రహదారిలో కనపర్రు సమీ పంలో పదెకరాలను కేటాయించి శంకుస్థాపన చేసినా అది కార్య రూ పం దాల్చలేదు. ఇక్కడ రెండు వేల కుటుంబాలు మెకానిక్ వృత్తిపై ఆధార పడి జీవిస్తున్నాయి. కనపర్రు దగ్గర స్థలం పట్టణానికి దూరంగా ఉం దని.. మరో చోట ఆటోనగర్ ఏర్పాటు చేయాలని మెకానిక్‌లు కోరుతున్నారు.

(ఆంధ్రజ్యోతి - న్యూస్‌నెట్‌వర్క్)

రెక్కాడితేనే కాని డొక్కాడని జీవి తాలు మెకానిక్‌లవి. నిత్యం పను లు చేస్తేనే పూట గడుస్తోంది. అద్దె చెల్లించే స్తోమత లేక.. సొంత స్థలం లేక రోడ్ల పక్కన బంకులు ఏర్పాటు చేసుకుని.. వాహనాల మరమ్మతులు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. అ లాంటి వారి కోసం పట్టణ కేంద్రాల్లో ఆటోనగర్ల ఏర్పాటు ఏళ్లుగా కలగానే మారింది. మున్సిపాలిటీల పరిధిలో ఆటోనగర్‌ల ఏర్పాటు ఎన్నికల హా మీకే పరిమితమైంది. పట్టణాలు వి స్తరిస్తుండటంతో రోడ్డు మార్జిన్ల లో మెకానిక్ షెడ్లు నిర్వహించడం వా రికి సమస్యగా మారింది. ట్రాఫిక్ ని బంధనలతో మెకానిక్‌లు ఇబ్బంది లకు గురవుతున్నారు. ఆటోనగర్ ఏ ర్పాటు కోసం ప్రజా ప్రతినిధులకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేదని మెకానిక్‌లు వా పోతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆటోన గర్‌లను ఏర్పాటు చేయాలనే డి మాండ్లు తాజాగా మళ్లీ తెరపైకి వ చ్చాయి. అయితే ఆటోనగర్‌ల ఏర్పా టులో ఎమ్మెల్యేల చిత్తశుద్ధి కొరవడిం దన్న విమర్శలు వస్తున్నాయి.

- పిడుగురాళ్ల: పిడుగురాళ్ల, కొండమోడు సమీపంలో 2017-18లో

(మిగతా 8వ పేజీలో)



కౌలుకు రెక్కలు

వరి సాగుకు రైతుల ఆసక్తి

- ఎకరాకు 10 నుంచి 15 బస్తాలు ధాన్యం
- గత ఏడాది కంటే 4 నుంచి 5 బస్తాలు పెరుగుదల
- ఎకరాకు రూ.10 వేలు తగ్గిన మెట్ట కౌలు
- పత్తి, మిరప సాగుకు ఆసక్తి చూపని రైతులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

అడపాదడపా వర్షాలు.. ఉరకలె త్తుతూ వస్తోన్న కృష్ణమ్మతో రైతు లు సాగుకు సమాయత్తమవుతు న్నారు. వర్షాలు కురవకపోయినా జలాశయాల్లో నీటి నిల్వలు ఆశాజ నకంగా పెరుగుతుండటంతో రైతు ల్లో వరి సాగుకు భరోసా నెలకొంది. ఈ క్రమంలో ఎక్కువ మంది రైతు లు వరి సాగుకు మొగ్గు చూపు తుండటంతో మాగాణి భూముల కౌలురేట్లు పెరిగాయి. గత ఏడాది ఆశాజనకంగా దిగుబడులతో పాటు ధర రావడంతో ఖరీఫ్‌లో ఎ క్కువ మంది వరి సాగుకు ఆసక్తి చూపు తుండటంతో కౌలు పెరుగుదల కు ఒక కారణంగా ఉంది. నీటి వసతి, వరి సాగుకు అనుకూలమైన భూ ముల్లో ఎకరాకు 10 నుంచి 15 బస్తాల వరకు కౌలు ఉన్నట్లు రైతు లు తెలిపారు. గత ఖరీఫ్‌లో ఎక రాకు 7 నుంచి 10 బస్తాల లోపు కౌలు ఉండగా ఇప్పుడు పెరిగింది. గత ఏడాది ఖరీఫ్, రబీలో వరి రెండు పంటలు పండింది. ఎకరాకు 35 నుంచి 40 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చింది. దీంతో ఈ సారి కూడా వరి రెండు పంటలు వేయవచ్చని కౌలు రేటును రైతులు పెంచారు. ఈ పరిస్థితుల్లో గతం కంటే అధికంగా ఖరీఫ్‌లో 1.34 లక్షల ఎకరాల్లో వరి సాగు

(మిగతా 8వ పేజీలో)

పొగాకు మొత్తం కొనుగోలు చేస్తాం

- నల్లబర్లి రైతులందర్నీ ఆదుకునేందుకు చర్యలు
- చిలకలూరిపేటలో కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

నాదెండ్ల, జూన్ 28 (ఆంధ్ర జ్యోతి): రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలి పారు. చిలకలూరి పేట లోని కొత్త మార్కెట్ యార్డులో నల్లబర్లి పొగా కు కేంద్రాన్ని శనివా రం ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ కష్టాల్లో ఉన్న పొగాకు రైతులను ఆదు కునేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు కే టాయించారన్నారు. రైతు లు పొగాకు బేళ్లను గ్రేడ్లు గా వర్గీకరించి కేంద్రాలకు తీసుకు వస్తే మంచి ధర లభిస్తుందన్నారు. నియోజక వర్గంలో సుమారు 99 వేల క్వింటాళ్ల పొగాకు నిల్వలు ఉన్నాయని, ఆ మొత్తాన్ని కొనుగోలు చేయాలని సూచిం చారు. వైసీపీ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రైతులకు సొమ్ము చెల్లించకుండా మొండిచేయి చూపితే కూటమి ప్రభుత్వం ఆ బకాయిలు చెల్లించిందన్నారు. కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం పొగాకును కొనుగోలు చేయడం ఇదే ప్రథ మమని తెలిపారు. నియోజకవర్గంలో రెండో కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది పొగాకు సాగును నిషేధించామని, ప్రత్యామ్నాయ పంటల సాగుకు సిద్ధమవ్వాలని రైతులకు సూచించారు. గుం టూరు జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వడ్రా ణం హరిబాబు మా ట్లాడుతూ ప్రభుత్వం చొరవ చూపి పొగా కును కొనుగోలు చే యకపోతే ఎంతో మంది రైతులు ఆ త్మహత్యలు చేసు కోవాల్సిన పరిస్థితి వచ్చేదన్నారు. రైతుల బాధలు తెలిసిన ప్రభుత్వం కష్టమై నా పొగాకు కొనుగోలుకు సిద్ధమైందన్నారు. ఈ కార్య క్రమంలో మార్కెటింగ్ శాఖ జేడీ కాకుమాను శ్రీనివాస రావు, మార్క్‌ఫెడ్ డీఎం నరసింహారెడ్డి, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ దగ్గుమల్లి హరిగోపాలం, జిల్లా వ్యవ సాయ అధికారి జగ్గారావు, యార్డు కార్యదర్శి తిరుపతి రాయుడు తదితరులు పాల్గొన్నారు.



పొగాకును పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే పుల్లారావు, హరిబాబు

మరో రైలు మార్గం.. సిద్ధం

- 4 నుంచి శ్రీకాళహస్తి లేన్‌లో రాకపోకలు
- తిరుపతి - నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌కు అనుమతి
- న్యూపిడుగురాళ్ల స్టేషన్-శావల్యాపురం వరకు పూర్తి



నెమలిపురి రైల్వే స్టేషన్

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

గుంటూరు డివిజన్ పరిధిలో మరో రైలు మార్గం సిద్ధ మైంది. చిరకాల స్వప్నమైన శ్రీకాళహస్తి రైల్వేలేన్ అందు బాటులోకి వచ్చింది. 2010-11లో 309 కిలోమీటర్ల రైల్వేలేన్ పనులు ప్రారంభించారు. అయితే తొలి దశలో న్యూ పిడుగు రాళ్ల నుంచి శావల్యాపురం వరకు నాలుగేళ్ల క్రితం ట్రాక్ నిర్మించారు. కొంతకాలంగా ఈ మార్గంలో సరుకు రవాణాకు గూడ్స్ రైళ్లను నడుపుతున్నారు. గూడ్స్ రైళ్ల రాకపోకలు జరుగుతున్నాయి. వచ్చే నెల 4 నుంచి ఈ మార్గంలో ప్రయాణికుల రైళ్ల రాకపోకలకు రైల్వే అధికారులు అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో నాందేడ్ - తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు రాకపోకలకు ఆమోదం తెలిపారు. న్యూ పిడుగురాళ్ల స్టేషన్ నుంచి శావల్యాపురం వద్ద పాత గోవా రైల్వేలైన్‌కు అనుసంధానం చేస్తారు. దీంతో 07189 నెంబరు గల నాందేడ్ - తిరుపతి రైలును ప్రతి శుక్రవారం నడపనున్నారు. అలాగే 07190 నెంబరు గల తిరుపతి - నాందేడ్ రైలును ప్రతి శనివారం నడప నున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను రైల్వేశాఖ విడుదల చేసింది. న్యూ పిడుగురాళ్ల నుంచి నెమలిపురి, రొంపిచర్ల, శావల్యాపురం, వినుకొండ స్టేషన్ల మీదగా రైలును నడపనున్నారు.

ఈ రైలుకు కొత్తగా నిర్మించిన రొంపిచర్ల స్టేషన్‌లో స్టాపింగ్ ఇచ్చారు. ఈ రైలు ప్రస్తుతం గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు మీదగా తిరుపతికి నడుపుతున్నారు. దీనిని న్యూ పిడుగురాళ్ల స్టేషన్ నుంచి రొంపిచర్ల, విను కొండ, దొనకొండ, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, కడప, రాజంపేట, రేణిగుంట మీదగా తిరుపతి రూట్‌కు మార్చారు. తొలిసారిగా శ్రీకాళహస్తి కొత్త రైల్వే లేన్‌లో తిరుపతి రైలును ఏర్పాటు చేస్తుండటంపై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య

సచివాలయ ఉద్యోగుల బదిలీల కోలాహలం

- ఉమ్మడి జిల్లా ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు కౌన్సెలింగ్

గుంటూరు సిటీ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఉమ్మ డి గుంటూరు జిల్లాలో సచివాలయ ఉద్యోగుల బదిలీ ల కోలాహలం శనివారం ఆరంభం అయ్యింది. పం చాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం పరిధిలోకి వచ్చే ఇం జనీరింగ్ అసిస్టెంట్‌ల కౌన్సెలింగ్ ప్రక్రియ గుం టూరు జిల్లా పరిషత్ ఆవరణలో జరిగింది. పం చా యతీ రాజ్ గుంటూరు జిల్లా ఎస్ఈ బ్రహ్మ య్య ఆధ్వర్యంలో జరిగిన కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు మూడు జిల్లాల నుంచి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తరలివచ్చారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 872 మం ది ఇంజనీరింగ్ అసి స్టెంట్‌లు ఆయా గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్నారు. వారిలో 473 మం ది ఐదేళ్ల సర్వీస్ పూర్తి చేసుకొని బదిలీకి అర్హులుగా ఉన్నారని అధికారులు తెలిపారు. హేతుబద్దీకరణ ప్రక్రియలో 513 ఇంజనీరింగ్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నట్లు తెలిపారు. వారిలో 283 మందికి క్లస్టర్లు ఉ న్నాయని, 192 మందికి క్లస్టర్‌లు లేవని పేర్కొన్నా రు. అయితే ప్రభుత్వం సూచించిన విధంగా 513 పోస్టుల్లో బదిలీ ప్రక్రియ జరుగు తుందని అధికారు లు వెల్లడించారు. కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు పలు వురు మహిళా ఉద్యోగులు చంటి పిల్లలను కూడా తీసుకొని వచ్చారు.



డీసీసీబీకి త్వరలో నూతన సీఈవో!

- ప్రతిపాదించిన చైర్మన్ మక్కెన
- అధికారులూ సమయపాలన పాటించాలని సర్క్యులర్

8



సీటీ శాఖలో బదిలీలకు రంగం సిద్ధం

- జాబితా సిద్ధం చేసిన అధికారులు
- జూలై 4 వరకు గడువు పొడిగింపు

పక్కాగా.. ఆస్తి పన్ను మదింపు

- ఆదాయం పెంచుకునే పనిలో పురపాలిక
- అక్రమాలకు చెక్ పట్టే పనిలో నిర్మాణాల సర్వే
- సత్తెనపల్లిలో వేగంగా కొనసాగుతున్న ప్రక్రియ

8

తొలి ఏకాదశిని ఘనంగా నిర్వహించాలి

- 6న కొండపండుగ భక్తులకు ఏర్పాట్లు చేయాలి
- శ్రీరామలింగేశ్వరస్వామి తిరునాళ్లపై సమీక్షలో చీఫ్‌విప్ జీవీ

వినుకొండ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): వచ్చే నెల 6న తొలిఏకాదశి పర్వదినం సందర్భంగా వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీరామ లింగేశ్వరస్వామి తిరునాళ్ల మహోత్స వాన్ని విజయవంతం చేయాలని ప్ర భుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో మధులత అధ్యక్షతన జరిగిన సమా వేశంలో కొండ పండుగ ఏర్పాట్లపై జీవీ సమీక్షించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ అత్యంత చారి త్రాత్మక ప్రాధాన్యం ఉన్న స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకునేం దుకు తరలివచ్చే వేలాది మంది భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నా రు. గతంలో శాంతి ఆశ్రమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన అఖండ జ్యోతి కార్యక్రమాన్ని ఈ సంవత్సరం ఆలయకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు. పండుగ రోజున కొండ పైకి ప్రైవేటు వాహనాలు ప్రవేశించకుండా పోలీసులు చర్యలు చేపట్టాలన్నారు. రూ.40 టిక్కెట్‌తో ఆర్టీసీ బస్సుల ద్వారా భక్తులను కొండపైకి చేర్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్న ట్లు తెలిపారు. వినుకొండ జూనియర్ కళా శాల, ఎన్ఎస్‌పీ కాలనీ గ్రౌండ్‌లో విద్యుత్ ప్రభలకు అనుమతులు ఇవ్వాలన్నారు. శివయ్య స్థూపం, ఏనుగుపాలెం రోడ్డు, ముం డ్లమూరు బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్ ప్రాం తాల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాట్లు చేయాలన్నారు. కొండపై కొబ్బరికాయలు, తినుబండారాలను అధిక రేట్లకు విక్రయిం చకుండా చర్యలు తీసుకోవాలని దేవ దాయశాఖ అధికారుల ను ఆదేశించారు. కొండపైన భక్తులకు ఏర్పాటు చేసే భోజనా లకు ముందుగానే ట్యాంకర్ల ద్వారా నీటిని చేర్చాలన్నారు. జీడీసీసీ బీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మా ట్లాడుతూ కొండపై జరి గే తిరునాళ్లకు అందరూ సమష్టిగా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్, తహసీల్దార్ సురేష్, దేవదాయశాఖ డీఈవో అచ్యుత వెంకట శ్రీనివాసరావు, ఈవో ప్రభాకరరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కె.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

మా ఏపీ ఎన్నికలకు సిద్ధం

తెనాలి అర్బన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ఏపీ ఎన్నికలకు సిద్ధం అవుతుందని సినీ దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు. పెదరావూరు స్టూడియోలో శనివారం విలేకర్లతో మాట్లాడుతూ పదవులకు పోటీ చేసే వారు తమ నామినేషన్ పత్రాలను సుల్తానాబాద్‌లోని మా ఏపీ కార్యాలయానికి జూలై 31లోగా పంపాలన్నారు. కార్యనిర్వాహక కమిటీకి పోటీ చేసే వారు రాష్ట్రానికి చెందినవారై ఉండాలన్నారు. ప్రసాద్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

SRI PATIBANDLA SITARAMAIAH HIGH SCHOOL
AFFILIATED TO CBSE

WE ARE HIRING!

SECONDARY SCHOOL TEACHERS
ENGLISH, PHYSICS, MATHS & TELUGU
Post Graduation/ Graduation & B.Ed
PREFERABLY FEMALE CANDIDATES
Mail Your Resume along with relevant certificates at
spshsem@gmail.com
SHORTLISTED CANDIDATES SHALL BE CALLED FOR DEMO CLASSES WITH ACTIVITIES AND / OR PERSONAL INTERVIEW
9126 333 555, 9735 333 555 www.spshsem.com

నష్టపరిహారంపై రైతుల ఆందోళన

● భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): వాడరేవు - పిడుగురాళ్ల హైవే విస్తరణకు భూములిచ్చే రైతులకు నష్టం జరగనివ్వనని, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శనివారం హామీ ఇచ్చారు. చిలకలూరిపేట మండలం గంగన్నపాలెం గ్రామానికి చెందిన పలువురు రైతులు చిలకలూరిపేట కొత్త మార్కెట్ యార్డ్‌లో పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం వద్దకు వచ్చారు. తమ భూములకు తక్కువ నష్టపరిహారం ఇవ్వబోతున్నారని తెలుసుకుని, తమ గోడును ఎమ్మెల్యే పుల్లారావు వద్ద వెల్లబోసుకున్నారు. జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం, విస్తరణకు ఇతర అభి వృద్ధి కార్యక్రమాలకు భూములు, భవనాలు ఇచ్చే రైతులు, యజమానులు ఎవరూ నష్టపోవడానికి వీల్లేదని ప్రత్తిపాటి ఈ సందర్భంగా పేర్కొన్నారు. వాడరేవు - పిడుగురాళ్ల హైవే విస్తరణకు భూములిచ్చే రైతులకు కూడా గతంలో చిలకలూరిపేట బైపాస్ నిర్మాణానికి భూము లిచ్చిన రైతులకు ఇచ్చిన విధంగా పరిహారం అందించాలని స్పష్టం చేశా రు. గంగన్నపాలెం, పసుమర్రు గ్రామాల రైతులకు కలెక్టర్ తప్పకుండా న్యాయం చేస్తారని, అవసరమైతే ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు ఖచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.

నోటీసులు తిరస్కరించిన గంగన్నపాలెం రైతులు

వాడరేవు - పిడుగురాళ్ల హైవే విస్తరణకు సంబంధించి భూములు కోల్పోతున్న కొందరు రైతులకు అధికారులు శుక్రవారం నోటీసులు ఇవ్వబోగా రైతులు వాటిని తిరస్కరించారు. చిలకలూరిపేట నరసరావుపేట మధ్య గంగన్నపాలెం, కోమటినేనివారి పాలెం గ్రామాలకు సమీపంలో ఏడు సర్వే నంబర్ల పరిధిలో ఉన్న రైతులకు నోటీసులు ఇవ్వడానికి అధికారులు సిద్ధం చేశారు. ఈ సర్వే నంబర్లలోని భూముల రైతులకు ఎకరాకు రూ.25 లక్షల చొప్పున విలువ కట్టారు. ప్రభుత్వ ప్రకారమే భూమి విలువ ఎకరా రూ.97 లక్షలుగా ఉందని, అంతకు తక్కువగా ఎట్టి పరిస్థితుల్లో నష్టపరిహారంగా తీసుకోబోమని రైతులు తేల్చి చెప్పారు. తక్కువ నష్టపరిహారం ఇవ్వాలని చూస్తే తమ భూము లను హైవే విస్తరణకు ఇచ్చేది లేదని రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు.

ఫిర్యాదుదారులతో సున్నితంగా మాట్లాడాలి

● డీఆర్ఎం సుధేష్ణ సేన్



సమావేశంలో పాల్గొన్న డీఆర్ఎం సుధేష్ణ సేన్

గుంటూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): సామాజిక మాధ్యమాల ద్వారా రైళ్లలో కలిగిన అసౌకర్యాలపై ప్రయాణికులు చేసే ఫిర్యాదులపై సంబంధిత సిబ్బంది ఎంతో జాగ్రత్తగా స్పందించాలని డివిజనల్ రైల్వే మేనేజర్ సుధేష్ణ సేన్ ఆదేశించారు. ఈ అంశంపై ఆమె కమర్షియల్ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. డీఆర్ఎం మాట్లాడుతూ ప్రయాణికులతో కఠినంగా మాట్లాడవద్దన్నారు. సమస్యని తదుపరి స్టేషన్‌లో పరిష్కరిస్తామని చెప్పి ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో సీనియర్ డీసీఎం ప్రదీప్‌కుమార్, సీనియర్ డీపీవో షాబాజ్ హనూర్, రైల్వే కమర్షియల్ కంట్రోలర్స్ పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో షబీనాకు కాంస్యం



మంగళగిరి సిటీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కర్ణాటకలోని ధావన్‌గిరిలో జరుగుతున్న జూనియర్ నేషనల్ ఎక్విప్డ్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గుంటూరు జిల్లా తెనాలికి చెందిన షేక్ షబీనా 84 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించింది. షబీనా స్క్వాట్‌లో 202.5 కిలోలు, బెంచి ప్రెస్‌లో 97.5 కిలోలు, డెడ్ లిఫ్ట్‌లో 182.5 కిలోలు కలిపి మొత్తంగా 482.5 కిలోల బరువును ఎత్తి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. షబీనాను సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, గౌరవాధ్యక్షుడు మద్ది ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సకల కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ భాస్కరరావు, సంధాని అభినందించారు.

పోలీసు శాఖకు బొలెరో వాహనం విరాళం

●చలపతి ఎడ్యుకేషన్ సొసైటీ అందజేత



ఎస్పీ సతీష్‌కుమార్‌కు వాహన తాళాలను అందజేస్తున్న చైర్మన్ వైవీ ఆంజనేయులు

తాడికొండ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా పోలీసు శాఖకు చలపతి ఎడ్యుకేషన్ సొసైటీ చేయూత నిచ్చింది. విద్యా సంస్థల అధినేత, మాజీ ఎమ్మెల్యే వై.వీ ఆంజనేయులు రూ.10.50 లక్షల విలువైన బొలెరో వాహనాన్ని జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్‌కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వై.వీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజా కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. నిత్యం ప్రజలకు విలువైన సేవలు అందిస్తున్న పోలీసులకు వాహనం సమకూర్చడం ఎంతో తృప్తి నిచ్చిందన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖకు వైవీ ఆంజనేయులు అందించిన సహకారం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోతడక చలపతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా నాగ శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ రమణ కుమార్, తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ తాడికొండ సీఐ కె.వాసు, ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.

ముగ్గురు డీజిల్ దొంగల అరెస్టు

పెదకాకాని, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఆటో నగర్‌లో లారీల్లోని ఆయిల్ కాజేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు శనివారం పెదకాకాని పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... గుంటూరు శుద్ధపల్లి డొంకకు చెందిన సయ్యద్ అజాజ్, ఆనందపేటకు చెందిన షేక్ మున్నా, పొన్నూరు రోడ్డుకు చెందిన షేక్ నాగూర్ అనే ముగ్గురూ ఆటోనగర్లో రాత్రి ళ్లు రోడ్ల పక్కన ఉంచిన లారీల్లో డీజిల్ చోరీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక లారీ యజమాని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ముగ్గురు నిందితులను అదుపులో తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. నిందితుల నుంచి ఆటో, 130 లీటర్ల డీజిల్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను కోర్టుకు హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

అక్రమ మైనింగ్‌ను అడ్డుకున్న జన సైనికులు

● గ్రావెల్ లారీలు వీఆర్వోకు అప్పగింత

యడ్లపాడు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి తోట రాజారమేష్ ఆధ్వర్యంలో జన సైనికులు శనివారం సంగంగోపాలపురంలోని మట్టి తవ్వకాలను అడ్డుకున్నారు. అక్కడి ప్రభుత్వ, అటవీ భూముల్లో మట్టి తవ్వకాలు చేస్తున్న భారీ యంత్రాలను నిలుపుదల చేశారు. గ్రావెల్ తరలిస్తున్న మూడు టిప్పర్‌లను అడ్డుకున్నారు. గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అసైన్డ్, అటవీ భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని పార్టీ కార్యాలయానికి ఫిర్యాదులు రావడంతో ఈ ప్రాంతానికి వచ్చి పరిశీలించామని చెప్పారు. కేజీఎఫ్ సినిమా తరహాలో ఇక్కడ మట్టి తవ్వకాలు వందల ఎకరాల్లో జరిపారన్నారు. తహసీల్దార్ విజయశ్రీకి తవ్వకాలపై సమాచారం అందించగా పది నిముషాల్లో ఇక్కడకు వస్తున్నాని, లారీలను అడ్డుకుని తాళాలు స్వాధీనం చేసుకోవాలని చెప్పారన్నారు. మూడు గంటలు గడచినా రాకపోగా మైనింగ్ అధికారులకు సమాచారం ఇచ్చానంటూ కుంటి సాకులు చెబుతున్నారని మండిపడ్డారు. లారీ డ్రైవర్‌ను ప్రశ్నిస్తే తనకేమీ తెలియదని, రోడ్డుపైకి వెళ్లిన తరువాత ఏఎంఆర్ చెక్‌పోస్టు వద్ద తెలుస్తుందని చెప్పడాని, దీనిని బట్టి ఎంత పకడ్బందీగా ఈ మాఫియా సాగిస్తున్నారో అర్థమవుతుందన్నారు. ఎవరైతే అధికారులు అవినీతి పరులకు అండగా నిలుస్తారో వారిని రోడ్డుపై నిలబెడతామని హెచ్చరించారు. ఇక్కడ జరుగుతున్న అన్ని విషయాలను అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళతామన్నారు. టిప్పర్ల డ్రైవర్ల నుంచి స్వాధీనం చేసుకున్న తాళాలను స్థానిక వీఆర్వోకు అప్పగించారు. జనసేన నాయకులు ఉన్నారు.



మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతానికి వెళ్తున్న జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు

జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై సమీక్ష..



సమీక్షలో మాట్లాడుతున్న న్యాయాధికారి సత్యశ్రీ

నరసరావుపేట లీగల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): జూలై 5న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై శనివారం న్యాయాధికారులు సబ్ డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో సమీక్ష నిర్వహించారు. 13వ అదనపు జిల్లా సెషన్స్ అధికారి ఎన్.సత్యశ్రీ మాట్లాడుతూ కేసులను అధిక సంఖ్యలో రాజీ మార్గం ద్వారా పరిష్కరించేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలన్నారు. నరసరావు పేట, చిలకలూరిపేట, వినుకొండ రూరల్ పోలీస్ స్టేషన్లు, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ అధికారులు లేవనెత్తిన పలు సందేహాలను నివృత్తి చేశారు. పలు ఇన్సూరెన్స్, చిట్‌ఫండ్ కంపెనీల ప్రతినిధులతోనూ సమీక్షించారు. జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని న్యాయాధికారి సత్యశ్రీ కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయాధికారులు ఎన్.లావణ్య, ఆర్.ఆశీర్వాదం పాల్, ఎం.గాయత్రి, న్యాయ వాద సంఘ అధ్యక్షుడు సుబ్బారావు, ఏపీపీ మల్లారెడ్డి, నరసరావు పేట డీఎస్పీ కె.నాగేశ్వరరావు, సీఐలు హైమారావ్, ఎంవీ చరణ్, ప్రభాకర్, రమేష్, లోకనాథం, ఎస్ఐలు పాల్గొన్నారు.

సూపర్ హిట్



నాజ్ కాంప్లెక్స్	-	గుంటూరు
హరిహర మహల్	-	గుంటూరు
వి ప్లాటినో	-	గుంటూరు
మైత్రి ఫొనిక్స్ మాల్	-	గుంటూరు
గోరంట్ల సినిమాస్	-	ఒంగోలు
సంగమేశ్వర	-	తెనాలి
లక్ష్మీ నరసింహా డీలక్స్	-	నర్సరావుపేట
కె.ఆర్. మిని	-	చిలకలూరిపేట
సురేష్ మహల్	-	చీరాల
మిని వి.ఎన్.ఎస్	-	అద్దంకి
ఊర్వశి	-	మంగళగిరి
అప్సర	-	టంగుటూరు
రాజ్యలక్ష్మి	-	రేపల్లె
లక్ష్మీ	-	సత్తెనపల్లి
అరుణ	-	వినుకొండ

అప్పు చెల్లించలేక ఆత్మహత్యాయత్నం

తెనాలి మారీసుపేట, జూన్28 (ఆంధ్రజ్యోతి): వ్యాపారంలో నష్టాలు రావడంతో.. అప్పులు తిరిగి చెల్లించ లేక ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం స్థానిక సుల్తానాబాద్‌కు చెందిన దామర్ల రామకృష్ణ స్వర్ణకారుడిగా జీవనం సాగిస్తున్నారు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వ్యాపారంలో నష్టాలు రావడంతో దాదాపుగా రూ. 48 లక్షలు అప్పులు చేశారు. అప్పులు చెల్లించలేక కోర్టును ఆశ్రయించి, రుణం ఇచ్చిన వారికి ఐపీ నోటీసులు పంపారు. వారు నివసించే ప్రాంతానికి చెందిన ఏసుబాబు తన రూ. 10 లక్షల అప్పు చెల్లించాలంటూ ఒత్తిడి చేయడంతో.. మనస్తాపం చెందిన రఘురామకృష్ణ పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్య శాలకు చికిత్స నిమిత్తం తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఏసుబాబు ఒత్తిడే కారణంగానే రఘురామకృష్ణ ఆత్మహత్యాయత్నం చేశారని భార్య, తల్లి ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో శనివారం 19.34 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. రెండు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుందన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	101, 109, 120
చికెన్ విత్ స్కిన్(కిలో)	194.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	204.00

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004.
ఫోన్ : 0863-2337730, మెయిల్ ఐడి: sbi.05256@sbi.co.in

Rule 8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ కాంద్రకుంట వెంకటేశ్వర్లు,** తండ్రి : రాములు, డోర్ నెం.19-10-93, చాకలికుంట, ఏటుకూరు రోడ్డు, గుంటూరు - 522003. **వేరొక చిరునామా:** డోర్ నెం.3-216కు పడమర వైపు, వార్డు నెం.3, దాచేపల్లి, పల్నాడు జిల్లా - 522414 వారు **తేదీ: 03-04-2025** నాటికి **రూ.13,30,128/-** (అక్షరాల పదమూడు లక్షల ముప్పై వేల నూట ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.03-04-2025**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.26-06-2025**న **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/చట్టబద్ధ వారసులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.


ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది: 03-04-2025** నాటికి **రూ.13,30,128/-** (అక్షరాల పదమూడు లక్షల ముప్పై వేల నూట ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైన మొత్తములు చెల్లించినచో తీసివేయబడును) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/చట్టబద్ధ వారసులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోవడంలో శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

శ్రీ కాంద్రకుంట వెంకటేశ్వర్లు, తండ్రి : రాములు గారికి చెందిన ఆస్తి: గుంటూరు జిల్లా (ప్రస్తుతం పల్నాడు జిల్లా), నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గురజాల సబ్-డిస్ట్రిక్ట్, దాచేపల్లి మండలం, దాచేపల్లి గ్రామం, దాచేపల్లి యొక్క డి.నెం.995/15-1, 3వ బ్లాక్‌లోని 111.11 చ॥గ॥లు లేదా 93.33 చ॥మీ॥లు లేదా 1000 చ॥అ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అందు డోర్ నెం.3-216కు పడమర వైపున నిర్మించిన ఆర్‌సిసి భవనం. **హద్దులు: తూర్పు :** షేక్ ఖాసిమ్ మొ॥ వారికి చెందిన ఆస్తి - 25'.0", **దక్షిణం :** షేక్ పకీర్ అహ్మద్ గారికి చెందిన ఆస్తి - 40'.0", **పడమర :** పంచాయితీ బజారు - 25'.0", **ఉత్తరం :** కాంద్రకుంట అచ్చమ్మ గారికి చెందిన ఆస్తి - 40'.0". **(రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.92/2013, తేది.08.01.2013 ప్రకారం)**

తేది : 26-06-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



ఉద్యోగావకాశాలు

⇒ అమెరికాలో మన తెలుగు వారి ఇంటిలో వంట పని మరియు బేబీ కేర్ టేకర్‌గా చేయుటకు ఆడ మనిషి కావలెను. అమెరికా వీసా ఉన్న వారు మాత్రమే సంప్రదించగలరు. మంచి జీతం ఇవ్వబడుతుంది. సంప్ర॥ 8179834027, వాట్సాప్ నెం: 7386338987. AJG-239422

⇒ NK అగ్రో ఎక్స్‌పోర్ట్స్ Pvt.Ltd, తోడేళ్ళగూడెం గ్రా, డోర్నకల్ మం, మహబూబాబాద్ జిల్లాలో పని చేయుటకు చిల్లిపౌడర్ మెషినరీ ఆపరేటర్స్-3 No.s కావలెను. అర్హత : ITI / పాలిటెక్నిక్ డిప్లొమా (ఏదైనా బ్రాంచ్), మెషీన్ ఆపరేటర్‌గా 3 నుండి 4 సం.లు అనుభవము వుండాలి. సంప్ర॥ 9949976505, మెయిల్ : hr@nkexpo.com AJG-238772

⇒ Wanted a well experienced Principal Wanted Eng. P.S. Social Staff for 8th to 10th. Contact : Sarojini Vidyalayas, Prathipadu & Pulladigunta, Guntur (Dt), Ph : 9491213407, 9542547509. AJG-239200

⇒ గుంటూరులో ఏజెన్సీ ద్వారా ప్రముఖ గవర్నమెంట్ హాస్పిటల్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేయుటకు ఆసక్తిగల యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు ESI / PF సౌకర్యం కలదు. సంప్రదించగలరు. ✆ 96665 61695 AJB-374

⇒ గుంటూరు సిటీలోని కొటక్ మహేంద్ర బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు 10th, పాస్, 50 సం॥పై వయస్సు వారు కావలెను. సంప్ర॥ 7036761665. AJG-239196

⇒ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం లేక కమీషన్ ఇవ్వబడును. సంప్ర॥ 98665 61116 AJG-239418

⇒ దయానంద వేద గురుకులం, రాయపూడి గ్రామం, తుళ్ళూరు (మం), BSC/MSC గణితం / సైన్స్ విద్యార్థులు కలిగిన మెయిల్ ట్యూటర్ కమ్ వార్డెన్ కావలెను. గురుకుల వాతావరణంలో పనిచేయగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు. సెల్ : 99859 78380 AJG-239280

⇒ తెనాలి కటివరం - కోపల్లె రోడ్డు మా వెంచర్ శ్రీ వేద ఇన్‌ఫ్రా నందు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలవారు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 7780569086, 9849055852. AJG-239279

⇒ High school Biology, Physics, Hindi, social, PET, computer operator and mother teachers. Sri Vidhya High School, NGGOs colony, Gnt. Cont : 9701022900 SSD-1476

⇒ ప్రముఖ ఆడిట్ ఆఫీస్ నందు Qualified or Semi-qualified Chartered Accountant's మరియు B.Com+Tally ERP అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. అడ్రస్ : 4/17, బ్రాడీపేట, గుంటూరు. ఫోన్ : 8886411177 RK-2295

⇒ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్లు / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం కలదు. జీతం 18k సంప్ర. 9848999184 / 9640648899 AJH-15081

అమ్మకము

⇒ గుంటూరు కార్పొరేషన్ లాల్‌పురం గ్రామం ఇళ్ళ ప్రక్కన వెంచర్‌లో 167 గజాల స్థలం అమ్మకానికి కలదు. నోబ్రోకర్స్, సంప్ర॥ 98668 88668. AJG- 239199

⇒ 40 లక్షల విలువ చేసే, లైట్ వెయిట్ రాళ్లు తీసే సెమీ ఆటోమేటెడ్ ప్లాంట్ & మెషినరీ మొత్తంగా కేవలం 15 లక్షలకు మాత్రమే అమ్మబడును. ఫోన్ : 9676991122 AJG- 239182

రియల్ ఎస్టేట్

⇒ సత్తెనపల్లి మున్సిపల్ పరిధిలో రఘురామ్ నగర్ పక్కన కొత్త బైపాస్ రోడ్ - గుంటూరు రోడ్ మధ్యలో AGKM డిగ్రీ కాలేజీ వెనుక 60 అ॥ రోడ్ ఫేస్‌లో CRDA అప్రూవల్‌తో 150 గ॥ నుండి ఓపెన్ ప్లాట్స్ కలవు. సంప్ర॥ +91 98665 61116. AJG-239417

⇒ శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు బిల్డింగ్స్ కొన॥ అమ్మ॥ మరియు లోన్స్ కొరకు సంప్ర॥ చంద్రమౌళినగర్, 7/2, ఎన్టీఆర్ స్టేడియం మెయిన్ గేటు ఎదురు రోడ్డు, సెల్ : 98490 38672, 81869 46260. AJG-239412

⇒ తెనాలి మరియు పరిసర ప్రాంతాలలో ఇల్లు, ఇళ్ళ స్థలాలు కొనదలచిన మరియు అమ్మవలసిన వారు సంప్రదించండి : 7981259932, 8008606975. AJG-210444

తెనాలిలో అతి తక్కువ ధరకే CRDA ప్లాట్లు

తెనాలి 10KM పరిధిలో మరియు పరిసర ప్రాంతాలలో ఎక్కడ లేని విధంగా తక్కువ ధరకే CRDA వారి అప్రూవల్ పొందిన ప్లాట్లు కలవు. (13 వెంచర్లు దిగ్విజయంగా పూర్తి చేసిన ఆంజనేయ హౌసింగ్ ఎస్టేట్ (ప్రై॥లి॥) వారి మారుతి డెల్టా సిటీ వెంచర్ నందు 150, 167, 200, 250 చ॥గ॥లో లభ్యం.

సంప్రదించండి : 99859 65201 9032 33 11 99

⇒ గుంటూరు నగరంలోని 3rd ఫేజ్, గొల్లపూడి to చెన్నై హైవే 200 అడుగుల (మాస్టర్ ప్లాన్) రోడ్ దగ్గరలో పుష్కలమైన మంచి నీటిని గుంటూరు నగర వాసులకు అందిస్తున్న అతి మెరుగైన ప్రాంతంలో 25 ఎకరాల మెగా C.R.D.A ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్, విల్లాస్ కొరకు సంప్ర॥ శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, చంద్రమౌళినగర్, 7/2, NTR స్టేడియం దగ్గర, గుంటూరు. సెల్ : 98490 38672, 81869 46260. AJG-239409

⇒ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. Ph: 73823 96677. SAAA-928

స్థలం అమ్మకము

⇒ గుంటూరు షాప్ ఎంప్లాయిస్ కాలనీ, మెయిన్ రోడ్, బస్టాండ్ దగ్గరలో పడమర 22.1/2 అడుగులు, దక్షిణం 30 అడుగులు, 76.1/2 గజముల కార్నర్ స్థలం అమ్మకానికి కలదు. సంప్ర॥ 9441033069. AJG-239189

PLOT FOR SALE

⇒ గుంటూరు శిల్పారామంకు 3 కి.మీ. IRR 80 అ. రోడ్డు దగ్గర, పలకలూరు 150 అ. రోడ్డు మెగా వెంచర్‌లో, న్యూ సచివాలయం దగ్గర, కంతేరు, పొన్నెకల్లులో, VJA బందరు రోడ్డులో CRDA ప్లాటు. 70% బ్యాంక్‌లోన్ ✆ 99859 40379 AJB-132

ఇల్లు అమ్మకము

⇒ గుంటూరు బ్రాడీపేట 4/15 నందు 250 గజాల స్థలంలో గల 2 అంతస్తుల పాత భవనం పడమర ఫేసింగ్ భవనం అమ్మకం. సంప్ర : 99085 12652 AJB-235533

⇒ మార్టూరు గవర్నమెంట్ హాస్పిటల్ బ్యాక్ సైడ్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును. 3.5 సెంట్లు. కొనదలచిన వారు వెంటనే సంప్రదించండి. 50లక్షలు. సెల్ : 73374 56808 AJT-239880

FLAT FOR SALE

⇒ తెనాలి కొత్తపేట, అష్టలక్ష్మి గుడి దగ్గర మహాలక్ష్మి టవర్స్, ఫ్లాట్ నెంబర్ - 402లోని డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 6305370456 AJG-239282

⇒ గుంటూరు వసంతరాయపురం మెయిన్ రోడ్ నీళ్ల ట్యాంకీల ప్రక్కన గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న సాయి చంద్రిక రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ నందు ట్రిపుల్ బెడ్ రూమ్ తూర్పు ఫేస్ 1730 sft, 5th ఫ్లోర్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 78421 43186 SJA-129

⇒ పొన్నూరు రోడ్డు ఐ పి డి కాలనీ మెయిన్‌రోడ్ ఆనంద్ నిలయం అపార్ట్‌మెంట్లో ఫుల్ ఫర్నిష్డ్ 2Bhk, వెస్ట్ ఫేసింగ్ 1000 Sft, కలిగిన ఫ్లాట్ అమ్మబడును. ఫోన్ : 9866029854, 63027 46458 RK-2294

అద్దెకు

⇒ గుంటూరు, లాలాపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వెనుక తూర్పు దిక్కు వాకిలి క్రింద 800 Sq.ft పైన 800 Sq.ft షోరూమ్ / షాపులకు అద్దెకు కలదు. విడి విడిగా కూడా ఇవ్వబడును. సెల్ : 99481 97803. AJG- 239198

⇒ గుంటూరు, అరండల్‌పేట 11/1 వలైను, డోర్ నెం. 6-11-42 నందు గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీస్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. 7396887273, 9492716403 AJG- 239314

⇒ అంకమ్మనగర్ మెయిన్ రోడ్, యస్వీ బంగ్లా ఎదురు 24 గం. మంచినీటితో ఫ్యామిలీకి, బ్యాచిలర్స్‌కు రెండు గదుల పోర్షన్ మరియు 3వ ఫ్లోర్‌లో డబుల్ రూమ్ అద్దెకు గలవు. సెల్ : 99591 25860 RK- 2282

బోర్ వెల్స్

⇒ విజయ బోర్ వెల్స్ : 4-1/2, 6-1/2; 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887. AAA-10209

చెదల నివారణ

⇒ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5 సం॥ గ్యారంటీ. AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజారు, గుంటూరు. ఫోన్ : 8978672824, 9848131213 AA-929

లీకేజీ సమస్యలా?

⇒ బాత్ రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజీపైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892 AJG-239197

బిల్డింగ్ డిమాలిష్

⇒ పాత బిల్డింగ్స్, పెంకుటిళ్ళు, రేకుల షెడ్లు, పగలకొట్టబడును మరియు పాత కలప, ఐరన్ రేకులు, సిమెంట్ రేకులు కొనబడును. ఫోన్ : 9849481424, 80746 77449. AJG-210666

పాత బిల్డింగ్ పగులకొట్టబడును

⇒ పాత పెంకుటిల్లు, పాత రేకుల షెడ్లు, పాత కలప కొనబడును. పాత దర్వాజాలు, పాత కిటికీలు కొనబడును. పాత సిమెంట్ రేకులు, ఐరన్ రేకులు కొనబడును. గుంటూరు. సంప్ర॥98850 16500, 95051 21245 AJG-238769

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

ఎడ్యుకేషన్

⇒ లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2026, అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. క్రొత్త బ్యాచ్ ప్రారంభ తేది : 17-07-25. శ్రీ దివ్య ఇన్స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. సెల్ : 73967 55801, 73865 51911. NAM-61

ఒకే సం॥లో టెన్త్, ఇంటర్

⇒ ఒకే సం॥లో టెన్త్, ఇంటర్ (అన్ని గ్రూపులు) APOSS, NIOS, ఆంధ్ర, నాగార్జున యూనివర్సిటీల డిగ్రీ, పీజీ అన్ని గ్రూపులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. విజయవాణి హై స్కూల్, కటివరం, తెనాలి. సెల్ : 9347847778 AJG-239272

SPOKEN HINDI

⇒ Learn Online / Offline Spoken Hindi / English, French & German within 30 Days. 100% Guarantee for all Ages. Free Demo. ✆ 98495 42456. AJB-208

CHANGE OF NAME

⇒ యంపరాల శ్రీదేవి W/o. యంపరాల వెంకటేశ్వరరావు, డోర్ నెం. 4-102/3, పొత్తూరు, గుంటూరు- 522005, కాపురస్తురాలినైన నేను వ్యక్తిగత కారణాల వల్ల నా పేరును యంపరాల శ్రీదేవి నుండి యంపరాల నాగరాజ గా మార్చుకున్నాను. కావున ఇహ నుండి నన్ను యంపరాల నాగరాజ గా పిలుస్తారు. AJG-238773

SHARES

⇒ షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్, ఫండమెంటల్స్ & టెక్నికల్స్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యులర్ / సండే బ్యాచ్) ఫ్యాకల్టీ బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్, GNT, Cont : 98854 69566. RK-620

జ్యోతిష్యాలయం

⇒ పండిత్. S. రాఘవేంద్రశాస్త్రి గారు. మీ సమస్యలకు ఫోన్ ద్వారా పరిష్కారమార్గం చెప్పబడును. స్త్రీ పురుషులకు ఎటువంటి కఠిన సమస్యలున్న దుర్గాదేవి పూజ హోమం ద్వారా శాశ్వత పరిష్కారం చూపించబడును. సెల్ : 9948667577 AJO-240908

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

5న జాతీయ లోక్ అదాలత్

మాచర్లటౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మాచర్లలోని మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జూలై 5వ తేదీన జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్లు మండల న్యాయ సేవా కమిటి అధ్యక్షుడు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శ్రీనివాస్ కళ్యాణ్ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అదాలత్‌లో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేయాలన్నారు. కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి విలువైన సమయాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దన్నారు. కేసుల పరిష్కారానికి అదాలత్ దోహదపడుతుందన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



కేసానుపల్లిలో రైతులు మట్టితో చదును చేస్తున్న పొలంబాట

స్వచ్ఛందంగా పొలంబాటకు మరమ్మతులు

దాచేపల్లి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): గత నాలుగేళ్లుగా ప్రభుత్వం పొలంబాటలను పట్టించుకోకపోవటంతో రైతులే ముందుకు వచ్చి చందాలు వేసుకొని పొలంబాటను అభివృద్ధి చేసుకున్నారు. కేసానుపల్లి గ్రామంలో కిలోమీటరు దూరం ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేపట్టకపోవటంతో గుంతలు ఏర్పడి కంప పెరిగి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ఈ క్రమంలో రైతులు వందమంది స్వచ్ఛందంగా చందాల రూపంలో రూ.3.50 లక్షలు సేకరించి రోడ్డు మరమ్మతులు చేసుకున్నారు. జక్కుల వీరాస్వామి, బొల్లా కిట్టారావు తదితరులు పర్యవేక్షించారు.

ఆయిల్‌ఫాం సాగుపై రేపు అవగాహన సదస్సు

మాచవరం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని పిన్నెల్లి గ్రామంలో ఈనెల 30వ తేదీన ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఉద్యానశాఖ అధికారి అంజలి బాయి శనివారం తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, జిల్లా అధికారులు హాజరు కానున్నట్టు ఆమె తెలిపారు.

రోడ్డుపై గుంతల పూడ్చివేత

మాచర్లటౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యాన శనివారం పట్టణంలోని రైల్వేగేటు, చంద్రవంక బ్రిడ్జివద్ద గుంతలు పూడ్చివేశారు. గుంతల వలన ట్రాఫిక్ నిలిచిపోతుండడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని, దీన్ని దృష్టిలో పెట్టుకొని గుంతలు పూడ్చినట్లు సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ముత్యాల పాపిరెడ్డి, ఆర్టీసీ ఉద్యోగి శ్రీనివాసరావు, వినయ్ హరి, రాజు, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీ రవీంద్రకుమార్ బదిలీ

మాచర్ల రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అడిషనల్ సివిల్ జడ్జి కోర్టులో ఏపీపీగా విధులు నిర్వహిస్తున్న రవీంద్రకుమార్ బాపట్ల కోర్టుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని కోర్టు ఆవరణలో రవీంద్రకుమార్‌ను పట్టణ ప్రముఖులు సన్మానించారు. కార్యక్రమంలో జనసేన అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు, మేకపోతుల లింగారెడ్డి, సాగి వీరాంజనేయులు, బొమ్మిరెడ్డి రామకృష్ణారెడ్డి, మెట్టు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ మనీషాకు అభినందనలు

మాచర్ల రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మాచర్ల మండల ఇన్‌చార్జి ఎంపీపీగా ఎన్నికైన పరిమళ మనీషాకు టీడీపీ మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ అభినందనలు తెలిపారు. మాచర్ల ఎంపీపీ పీఠాన్ని టీడీపీ మొదటి సారిగా దక్కించుకోవడాన్ని ఆయన గుర్తుచేస్తూ పార్టీలో అందరినీ కలుపుకొని పోయి పదవికి వన్నె తీసుకురావాలని కోరారు. మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

పొగాకు వ్యతిరేక దినోత్సవం

రెంటచింతల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): దుర్గిలోని జడ్పీ హైస్కూల్‌లో శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు దుర్గి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భానుప్రకాష్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌వీ శ్రీనివాసరావు, సీహెచ్‌వో కల్పన, ఎంఎల్‌హెచ్‌పీ గాయత్రి, శివమ్మ, ఇన్‌చార్జి హెచ్ఎం హనుమంతురావు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అనసూయమ్మకు ఘన నివాళులు

గురజాలటౌన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు యేచూరి శివ మాతృమూర్తి అనసూయమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు శనివారం పట్టణంలోని శివ నివాసానికి చేరుకొని అనసూయమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నివాళులర్పించిన వారిలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఏపీడబ్ల్యూజే నేతలు పాల్గొన్నారు.

నేడు పులిపాడులో ఉచిత మెగా వైద్య శిబిరం

గురజాలటౌన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని పులిపాడు గ్రామంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఉన్నం హాస్పిటల్ సహకారంతో ఆదివారం టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యాన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఎముకలు, కీళ్లు, గైనకాలజిస్ట్, చర్మ సంబంధ వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు సమస్యలకు చికిత్సలు చేయనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2వరకు వైద్య శిబిరం నిర్వహించనున్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

ముప్పాళ్ళ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని ఎంపీడీవో రత్నం అన్నారు. మండలంలోని మాదల, దమ్మాలపాడు గ్రామాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యర్థాలను డస్ట్‌బిన్‌లో వేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు, టీడీపీ నాయకులు

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

మాచవరం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): వేమవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సచివాలయ సిబ్బంది, స్థానిక టీడీపీ నాయకులు శనివారం తనిఖీలు నిర్వహించారు. ఇటీవల వేమవరం, చెన్నాయపాలెం గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలపై ఆరోపణలు రావటంతో ఈ తనిఖీలు చేశారు. అయా కేంద్రాల్లో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు ఇస్తున్న పౌష్టికాహారం, కోడి గుడ్లను పరిశీలించారు. అదేవిధంగా రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ షరీఫ్, స్థానిక టీడీపీ నాయకులు కొలగాని శివ, ఆనందరావు, కోళ్ళ గంగాధర్ పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు తూట్లు

- గ్రామాల ముగింట చెత్త కుప్పలు
- నిప్పుపెట్టడంతో వ్యాపిస్తున్న పొగ
- ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు



రోడ్డు పక్కన చెత్తకు నిప్పు పెట్టడంతో వెలువడుతున్న పొగ



క్రోసూరు ఊరి బయట వేసిన చెత్త కుప్పలు

క్రోసూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండలంలో దాదాపు ప్రతి గ్రామంలోని పొలిమేరల్లో చెత్త కుప్ప లు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. దీంతో రాక పోకలు సాగించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు పక్కన చెత్తకుప్పలు వేయటమే కాక వాటికి నిప్పు పెడు తుండటంతో వెలువడే పొగతో ఆ మార్గం గుండా ప్రయాణం చేసే వారు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఒకవైపు ప్రభుత్వం స్వచ్ఛాంధ్రప్రదేశ్ పేరుతో అనేక కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ అవి మాటలకు, కాగి తాలకే పరిమితమవుతున్నాయి. ర్యాలీలు, మానవహా రాలు నిర్వహిస్తున్నారే తప్ప కార్యాచరణ మాత్రం శూన్యం. రోడ్ల పక్కన చెత్త కుప్పల్లో పందులు, కుక్క లు ఉంటూ రాకపోకలు సాగించే వారిపై పడి రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మండలంలో 18గ్రామ పంచాయతీలు ఉండగా 11 గ్రామాల్లో డం పింగ్ యార్డులు అందుబాటులో ఉన్నాయని అధికా రులు చెపుతున్నప్పటికీ గ్రామాల వెలుపల చెత్తకు ప్పలు మాత్రం దర్శనమిస్తూనే ఉన్నాయి. అందుకూ రు, బాలెమర్రు, ఊటుకూరు గ్రామాల్లో స్థలాల సమస్య కారణంగా డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయలేదని అధికారులు చెపుతున్నారు. బయ్యవరం లో డంపింగ్ యార్డు నిర్మాణంలో ఉంది. గరికపాడు, గుడిపాడు గ్రామాల్లో డంపింగ్ యార్డుల ఊసే లేదు. ప్రభుత్వం డంపింగ్ యార్డుల పేరుతో సంప ద సృష్టి కేంద్రాలు ఏర్పాటు చేసి పంచాయతీలకు అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని చెపుతు న్నప్పటికీ అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయ టం లేదు. మండలంలో ప్రతి గ్రామంలోను స్వచ్ఛాం ధ్రప్రదేశ్ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నారని చెప్పవ చ్చు. ప్రభుత్వం ప్రతి వెయ్యి మంది జనాభా కు ఒక క్లాప్ మిత్రను నియమించి వారితో ఎప్పటిక ప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఎవ్వరూ పట్టించుకోలేదు. పొలి మేరల్లో ఉన్న చెత్త కుప్పలను తొలగించి గ్రామాలను శుభ్రంగా ఉంచా లని ప్రజలు కోరుతున్నారు.

రాకపోకలకు ఇబ్బందిగా ఉంది

● కే శ్రీనివాసరావు, అనంతవరం

క్రోసూరు ఊరి బయట ఉన్న చెత్త కుప్పలతో రాకపోకలు సాగించాలటే ఇబ్బందిగా ఉంది. కుప్ప ల్లో కుక్కలు, పందులు పొర్లాడుతూ జనం మీద పడి రోడ్డు ప్రమాదాలు సృష్టిస్తున్నాయి. .

చెత్త కుప్పలను వెంటనే తీసి వేయాలి

● కంచేటి పెద్దబ్బాయి, పీసపాడు

గ్రామాల వెలుపల చెత్తకుప్పలను వెంటనే తీసి వేయాలి. కుప్పలను వేయటమే కాక వాటికి నిప్పు కూడా పెడుతున్నారు. వెలువడే పొగతో ఇబ్బందులు పడుతున్నాం. ఊపిరి కూడా ఆడని పరిస్థితి నెలకుం ది. అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని పట్టిం చుకొని వెంటనే చర్యలు తీసుకోవాలి.

స్పెషల్ డ్రైవ్‌గా చేపడతాం

● శ్రీనివాసరావు, ఈవోపీఆర్‌డీ

మండలంలోని గ్రామాల ముంగిట ఉన్న చెత్త కుప్పలను తొలగించే పనిని స్పెషల్ డ్రైవ్‌గా చేపడ తాం. రెండు రోజుల్లో కార్యాచరణలోకి దిగుతాం. క్లాప్ మిత్రలను కూడా రంగంలోకి దించి యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య కార్యక్రమాలు చేపడతాం. దీనికి సంబంధించి ఉన్నతాధికారుల నుంచి కూడా స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి.



మంత్రులు నారాయణ, కొల్లు రవీంద్ర, ఎం రామ్ ప్రసాదరెడ్డిలతో విజయవాడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

మంత్రులను కలసిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పీ నారాయణ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రవాణా శాఖ మంత్రి ఎం రామ్ ప్రసాదరెడ్డిలను శనివారం విజయవాడలోని వారివారి కార్యాలయాల్లో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కలిశారు. సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి రామ్‌ప్రసాదరెడ్డి కన్నాను ఘనంగా సన్మానించారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

● డీసీహెచ్‌ఎస్ వెంకట రంగారావు

మాచర్ల రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఉమ్మడి గుంటూరు జిల్లా డీసీహెచ్‌ఎస్ బందారు వెంకట రంగారావు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఆయన వైద్యులతో సమావేశమయ్యారు. ఆసుపత్రిలో వంద శాతం కాన్పులు పూర్తి చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఈ-ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఆసుపత్రిలో బ్లడ్‌బ్యాంకు ప్రారంభానికి చర్యలు చేపడతామన్నారు. వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం ఆసుపత్రిలో ఓపీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కేవీ చారి, వైద్యులు జయప్రకాష్, ఉదయభాను, మురళి, లావణ్య, రాణి, రేవతి, వంశీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

మాచర్లటౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్‌వీఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం పట్టణానికి చెందిన కృష్ణవేణి జూనియర్ కళాశాల, ఎస్‌వీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య ఆధ్వర్యాన నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. టీడీపీ సీనియర్ నేత, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ఈ శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కేరళ రాష్ట్రానికి చెందిన శ్రీధరియం ఆయుర్వేదిక పంచకర్మ వైద్యులు కృష్ణదాస్ వైద్య సేవలందించారు. శిబిరంలో సుమారు 150మంది వైద్య సేవలు పొందారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు గుమ్మడి సుబ్బారావు, చిక్కాల శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



వ్యవసాయ ఫీడర్‌ను ప్రారంభిస్తున్న మాచర్ల డీఈ సింగయ్య

వ్యవసాయ విద్యుత్ ఫీడర్ ప్రారంభం

పిడుగురాళ్ల, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కోణంకి, పాత గణేశుడు 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాలలో నూతనంగా బిగించిన వ్యవసాయ ఫీడర్ బ్రేకర్‌లను మాచర్ల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూతలపాటి సింగయ్య ప్రారంభించారు. ఆర్‌డీఎస్‌ఎస్ పథకం కింద రూ.45 లక్షలతో వీటిని ఏర్పాటుచేశారు. అధిక లోడుతో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఆ ఇబ్బందులు తొలగిపోనున్నాయి. కార్యక్రమంలో పిడుగురాళ్ల రూరల్ ఏఈ లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

నట్టల నివారణ కార్యక్రమం

అచ్చంపేట, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మండలంలో ఈనెల 30వ తేదీ నుంచి జూలై 10వరకు నట్టల నివారణ కార్యక్రమం జరుగుతుందని మండల వెటర్నరీ డాక్టర్ బీ ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ మాధవి, డాక్టర్ యాస్మిన్ సుల్తానా శనివారం తెలిపారు. ఇప్పటికే నీలేశ్వరపాలెం, చామర్రు, అచ్చంపేట, కొత్తపల్లి, తాళ్ళచెరువు గ్రామాల్లో ఈ మందులు వేసినట్టు తెలిపారు.

బెల్లంకొండ మండల వైపీపీ కన్వీనర్‌గా నర్సిరెడ్డి

బెల్లంకొండ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): బెల్లంకొండ మండల వైపీపీ కన్వీనర్‌గా పాపాయపాలెం గ్రామానికి చెందిన అన్నపరెడ్డి నర్సిరెడ్డిని నియమించారు. శనివారం నియామకపత్రాన్ని అందుకున్నారు. నర్సిరెడ్డిని వైసీపీ మండల నాయకులు అభినందించారు.

రైతులు పంట్లతోటలు సాగుచేయాలి

ముప్పాళ్ల, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు తమ పొలంలో పండ్లతోటల సాగుకు ప్రభుత్వం ఉపాధి పథకం ద్వారా ప్రోత్సాహం అందిస్తుందని ఉపాధిహామీ ఏపీఓ ఏడుకొండలు శనివారం తెలిపారు. రైతులు తమ పొలాలలో మామిడి, జామ, జీడిమామిడి, నిమ్మ, స్వీట్ ఆరెంజ్, తైవాన్‌జామ, కొబ్బరి, సపోట, సీతాఫలం, దానిమ్మ, అంజీర, ఆపిల్‌బేర్, డ్రాగన్ ఫ్రూట్‌తోపాటు మునగ, గులాబీ, మల్లెతోటలు సాగు చేయవచ్చన్నారు. గులాబీ, మల్లె, మునగ సాగుచేయడానికి 25 సెంట్ల భూమి సరిపోతుందన్నారు. ఒక జాబ్ కార్డుదారునికి 5 ఎకరాల వరకూ పండ్లతోటల సాగు చేయవచ్చన్నారు. గుంతలు తీయడానికి, మొక్కలు నాటడానికి, మొక్కలు కొనుగోలుకు, సంరక్షణ ఎరువులు నీరు పోయడానికి 100 శాతం ఆర్థికసాయం అందుతుందన్నారు. పండ్లతోటల పెంపకందారునికి 3 సంవత్సరాల వరకూ 100 రోజుల వేతనం ఉపాధి కల్పిస్తుందన్నారు. లబ్ధిదారులకు ఉద్యానశాఖ ద్వారా సాగుపై శిక్షణ ఇస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

పెదకూరపాడు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): పొగాకు నియంత్రణ కార్యక్రమంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలను, ప్రోత్సాహక బహుమతులు డాక్టర్ ఎస్ మౌనిక అందించారు. మండలంలోని 75తాళ్ళూరు జడ్పీ హైస్కూల్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, 75తాళ్ళూరు ప్రభుత్వవైద్యశాల సూపర్‌వైజర్లు పిలిప్‌కుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం

కారంపూడి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కారంపూడి బ్రహ్మనాయుడు జడ్పీ హైస్కూల్‌లో వైద్యాధికారి కె.లక్ష్మీమౌనిక ఆధ్వర్యాన జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పొగాకు పరిశ్రమలు, వాటి ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్ బాణావత్ బాలునాయక్, హెచ్‌ఎం శేషిరెడ్డి, బాలాజీ, సుబ్బారావు, సీహెచ్‌వో మల్లయ్య, మణి, ఈశ్వరమ్మ, సల్మా, అనసూయమ్మ, అనురాధ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

నేరాలు జరగకుండా చూడాలి



ప్రతిభ చూపిన సిబ్బందికి బహుమతులు అందిస్తున్న సీఐ కిరణ్ కుమార్

సత్తెనపల్లి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ముప్పాళ్ళ, రాజుపాలెం, నకరికల్లు మండలాల పోలీసు స్టేషన్‌ల పరిధిలో నేరాలు జరగకుండా ఎస్‌ఐలు, సిబ్బంది చూడాలని సత్తెనపల్లి రూరల్ సర్కిల్ సీఐ కిరణ్ కుమార్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన క్రైం మీటింగ్ ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో ముమ్మరంగా గస్తీ నిర్వహించాలన్నారు. వాహనాలు అధిక లోడుతో వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లకు సూచనలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వాహణలో ప్రతిభ చూపిన రాజుపాలెం హెడ్ కానిస్టేబుల్ చెంచయ్య, కానిస్టేబుళ్ల రవితేజ, బాజీలకు ఆయన బహుమతులు అందించారు. సమావేశంలో ఎస్‌ఐలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి



పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో కాశయ్య తదితరులు


నకరికల్లు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జీ కాశయ్య అధికారులను ఆదేశించారు. శనివారం నకరికల్లులో పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మురుగు నిల్వ ఉండటం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయన తోపాటు డిప్యూటీ ఎంపీడీవో కేవీఎస్ ప్రసాదు ఉన్నారు.

ఘన వ్యర్థ రహిత గ్రామ పంచాయతీలే లక్ష్యంగా కృషి



వర్మి కంపోస్టు యూనిట్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు

సత్తెనపల్లి రూరల్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఘన వ్యర్థరహిత గ్రామ పంచాయతీలే లక్ష్యంగా అధికారులు కృషిచేయాలని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని నంది గామలో సుప్రీం లోకల్ ట్రైనింగ్ సెంటర్‌లో నియోజకవర్గంలోని సత్తెనపల్లి, రాజుపాలెం, ముప్పాళ్ళ, నకరికల్లు మండలాల డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఘనవ్యర్థాల సమర్ధనిర్వాహణ అంశాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ స్వచ్ఛత లక్ష్యాలను చేరుకోవటంలో ప్రజల పాత్ర కూడా కీలకమన్నారు. అనంతరం అధికారుల బృందం ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రంలోని వర్మి కంపోస్టు యూనిట్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు ఏ శ్రీనివాసరెడ్డి, రూపవతి, కేవీఎస్ ప్రసాదు, ఉటీసీ రిసోర్స్ పర్సన్ చెంబేటి బొల్లయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆడిట్ డిపార్ట్‌మెంట్ స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారావు

క్రీడలతో మానసిక ఉల్లాసం

పెదకూరపాడు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీరదారుఢ్యానికి ఉపయోగపడతాయని ఆడిట్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ కొర్లకుంట సుబ్బారావు అన్నారు. పెదకూరపాడులోని జడ్పీ హైస్కూల్లో పూర్వ విద్యార్థి షేక్ అక్బర్ సహకారంతో హాకీ, వాలీబాల్ పోటీల్లో రాణిస్తున్న 40 మంది క్రీడాకారులకు రూ.25వేల విలువైన క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ షేక్ బాజీ సైద్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోదేపల్లి రమాదేవి, ఇప్పల శ్రీనివాసరెడ్డి, హెచ్ఎం కాకాణి వెంకట రమణ, విప్పర్ల శ్రీనివాసరెడ్డి, షేక్ అక్బర్, చిల్లపల్లి సత్యం, మంచి నీళ్ళ శ్రీధర్, కుంచనపల్లి హనుమంతరావు, కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కారంపూడిలో పర్యటిస్తున్న కేంద్ర బృందం సభ్యులు, అధికారులు

కారంపూడి మండలంలో కేంద్ర బృందం పర్యటన

కారంపూడి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కారంపూడితోపాటు పెదకొదమగుండ్ల పంచాయతీలో శనివారం ఎస్ఎస్‌జీ 2025 కేంద్ర బృందం పర్యటించింది. పారిశుధ్యం, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ నిర్వహణ, తడిచెత్త, పొడిచెత్త, మరుగుదొడ్ల నిర్వహణ, అంగన్‌వాడీ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రార్థన మందిరాలలో మరుగుదొడ్ల నిర్వహణపై సర్వేచేశారు. ఢిల్లీకి చెందిన నలుగురు బృందంతోపాటు పంచాయతీరాజ్ డిప్యూటీ డైరెక్టర్, స్వచ్ఛసర్వేక్షన్ సభ్యుడు, జిల్లా కోఆర్డినేటర్ నవీన్‌కుమార్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ నాగేశ్వరరావు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, సర్పంచ్ సరస్వతి బాలునాయక్, కార్యదర్శులు కస్యానాయక్, రామరాజు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ప్రజాసేవతోనే ఉద్యోగుల్లో సంతృప్తి

● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

రెంటచింతల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ప్రజాసేవతోనే ఉద్యోగుల్లో సంతృప్తి నెలకొంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. శనివారం ఎంపీడీవో కె.సరోజనిదేవి ఉద్యోగవిరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వెనుకబడి ఉన్న మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి ఉద్యోగులంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేతోపాటు వివిధ శాఖల సిబ్బంది ఎంపీడీవోను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మేరి కనకం, డీఎల్‌డీవో గబ్రూనాయక్, ఈవో పీఆర్డీ శ్రీనివాసరావు, గాదే శ్రీనివాసరావు, రిటైర్డ్ ఎంఈవో నాగయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, డీసీ చైర్మన్ పోట్ల నరసింహారావు, సుమంత్‌రెడ్డి, రాయపరెడ్డి, నాగయ్య, రామకృష్ణ, హనిమిరెడ్డి, గుండా రామ్మూర్తి, పోట్ల సైదారావు, చేర్రెడ్డి కోటిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, ప్రభురాజ్, మాధవరావు, నాళం పెదబాబు, నేతాజీ పాల్గొన్నారు. కాగా పదవీవిరమణ చేసిన సరోజినిదేవి బీజేపీ ఇన్‌చార్జి గుమ్మడి నాసరయ్య, మండల మాజీ అధ్యక్షుడు పుల్లారెడ్డి, సీనియర్ నేతలు పాశం మట్టారెడ్డి, విజయ్‌కుమార్, గొబ్బూరి శ్రీనివాస్ నాయుడు సత్కరించారు.

విద్యార్థులకు పోటీలు

మాచర్లటౌన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాఠశాలల విద్యార్థులకు ఆరు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. రోల్ ఆఫ్ మదర్ ఇన్ చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ అనే అంశంపై సింగింగ్, వక్తృత్వ, స్టోరీ టెల్లింగ్, డ్రాయింగ్, వ్యాసరచన, స్కిట్ విభాగాల్లో పోటీలు జరిపారు. పోటీలను ఎంఈవో-2 ఏ సురేష్ పర్యవేక్షించారు. విజేతలు ఈనెల 30న నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. కార్యక్రమానికి హెచ్ఎం ఉషారాణి అధ్యక్షత వహించగా డిస్ట్రిక్ కోఆర్డినేటర్ ఏపీఎస్సీసీ ఆయేషాసుల్తానా, సుజాత, శాంతిబాయి, పవన్‌కుమార్, నాగమురళి, రమ్య, దివ్య, ప్రకాష్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

వ్యక్తిపై కర్రతో దాడి

దుర్గి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): చికెన్ విక్రయించడంలో ధరల వ్యత్యాసంపై ఘర్షణ జరిగి వ్యక్తిపై కర్రతో దాడిచేసి గాయపరిచిన సంఘటన మండలంలోని అడిగొప్పులలో జరిగింది. అడిగొప్పులలోని నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద షేక్ సైదా చికెన్‌షాపు నిర్వహిస్తున్నాడు. అదే ప్రాంతంలో కోళ్ల నాగేశ్వరరావు కోళ్లఫారం నిర్వహిస్తున్నాడు. చికెన్ విక్రయించే విషయంలో ధరల వ్యత్యాసంపై వీరిమధ్య శుక్రవారం ఘర్షణ జరిగింది. కోపోద్రిక్తుడైన నాగేశ్వరరావు కర్రతో శివయ్య తలపై కర్రతో దాడిచేశాడు. గాయాలపాలైన సైదాను కుటుంబసభ్యులు మాచర్ల ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. వైద్యులు ప్రాథమికచికిత్స అనంతరం నరసరావుపేటకు తరలించారు. సైదా కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు కేసు దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్‌ఐ సుధీర్‌కుమార్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు



శివయ్య

రెంటచింతల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యంపై రెంటచింతల పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. మండలంలోని జెట్టిపాలెంకు చెందిన మున్నా శివయ్య జీవాలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 26వ తేదీన బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అతని భార్య విజయసాయి శనివారం రెంటచింతల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నాగార్జున తెలిపారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

బెల్లంకొండ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని చంద్రాజుపాలెం గ్రామం జడ్పీ పాఠశాలలో పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ దీపిక శనివారం మధ్యాహ్న భోజాన్ని తనిఖీ చేశారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. బ్యాగ్‌లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్ మణికుమారి, సూపర్‌వైజర్ బాషా, హెచ్‌ఎం, టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బృహద్ వారాహిదేవిగా అమ్మవారు

నకరికల్లు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కుంకలగుంటలో ఉన్న భద్రకాళి సమేత ఉత్కంఠ వీరభద్రస్వామి దేవాలయంలో వారాహి నవరాత్రుల పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మూ డో రోజైన శనివారం బృహద్ వారాహి దేవిగా అమ్మవారు భక్తుల పూజలు అందుకున్నారు. అమ్మవారికి జరిగిన సామూహిక కుంకుమార్చనలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మల్లాది చంద్రశేఖర్‌శాస్త్రి శతజయంతి సభ

అమరావతి, జూన్ 28(ఆంధ్రజ్యోతి) శ్రీశృంగేరి శారదాపీఠం, టీటీడీ ఆస్థాన పండితులుగా పనిచేసి అనేక పౌరాణిక, ఆధ్యాత్మిక ప్రవచనాలతో దేశ విదేశాలలో పేరుగాంచిన మల్లాది చంద్రశేఖరశాస్త్రి శతజయంతి సందర్భంగా స్థానిక యోగాశ్రమంలో ప్రత్యేక సభ జరిగింది. కార్యక్రమంలో నోరి నారాయణమూర్తి, విశ్రాంత న్యాయమూర్తి మండడి చలపతిరావు, మల్లాది రామచంద్రశర్మ, మల్లాది వెంకటరామనాథశర్మ, శనగవరపు రామమోహనశర్మ, మాచిరాజు వేణుగోపాల్, పి.వెంకటేశ్వర్లు, మల్లాది ప్రభాకరశాస్త్రిలు ముందుగా చంద్రశేఖర్‌శాస్త్రి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి ప్రసంగించారు. అనంతరం చంద్రశేఖరశాస్త్రి అనుచరులు నోరి నారాయణమూర్తి మాట్లాడుతూ చంద్రశేఖరశాస్త్రి ప్రవచనాలు ఎంతో గొప్పగా ఉండేవన్నారు. చంద్రశేఖరశాస్త్రి కుమారులు వెంకటరామనాథశాస్త్రి మాట్లాడుతూ తన తండ్రి అమరావతిలోనే విద్యాభ్యాసం చేసి తొలి ప్రవచనం చేశారన్నారు.



శతజయంతి సభలో మాట్లాడుతున్న నోరి నారాయణమూర్తి



సత్తెనపల్లిలో గృహాల కొలతలు వేస్తున్న మునిసిపల్ సిబ్బంది

పక్కాగా.. ఆస్తి పన్ను మదింపు

● ఆదాయం పెంచుకునే పనిలో పురపాలిక ● అక్రమాలకు చెక్ పట్టే పనిలో నిర్మాణాల సర్వే ● సత్తెనపల్లిలో వేగంగా కొనసాగుతున్న ప్రక్రియ

సత్తెనపల్లి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘంలో పలువురు నిర్మాణ విస్తీర్ణం తక్కువ చూపి, ఆస్తి పన్ను తక్కువగా చెల్లిస్తున్నారు. పలు చోట్ల మూడంతస్తుల భవనాలకు ఒక అంతస్తుకు మాత్రమే పన్ను విధించేలా గత ఐదేళ్లలో జరిగింది. దీంతో పురపాలక సంఘ ఆదాయానికి గండిపడింది. వీటన్నింటినీ గుర్తించిన కూటమి ప్రభుత్వం ఆస్తి పన్ను మందిపును పక్కాగా చేపట్టాలని నిర్ణయించింది. పురపాలక సంఘంలో 15 శాతం రాబడి పెంచేలా దృష్టి సారించింది. పురపాలక సంఘంలో మొత్తం 16,300 అసెస్‌మెంట్లు ఉన్నాయి. 2019 నుంచి ఆస్తి పన్ను మందిపులో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రతి ఇంటిని పరిశీలించి కొలతలు వేసి.. అదనపు అంతస్తులు ఉంటే పరిగణలోకి తీసుకొని ఆస్తి పన్నును పక్కాగా మదింపు చేయాలని మార్గదర్శకాలు జారీ చేసింది. పురపాలక సంఘంలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో పలుకుబడి ఉన్న వారి భవనాలకు నామ మాత్రంగా ఆస్తి పన్ను విధించారు. మరి కొన్ని గృహాలకు కొలతలు తగ్గించి పన్ను వేశారు. వాణిజ్య భవనాలను నివాస గృహాలుగా చూపి పన్నులు వేసి అక్రమాలకు పాల్పడ్డారు. వీటన్నింటినీ గుర్తించిన ప్రభుత్వం ఈ సర్వే చేపట్టింది. ఫలితంగా పురపాలక ఆదాయం పెరగనుంది.

మార్గదర్శకాలు ఇలా...

ఇళ్లు, వాణిజ్య భవనాల యజమానులు పన్ను చెల్లిస్తున్నారా? నిర్మాణ విస్తీర్ణం మేరకు సిబ్బంది పన్ను విధించారా? అదనపు అంతస్తులకు పన్ను వేశారా? తదితరాలను పురపాలక అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నారు. ఈ నెలాఖరుకు సర్వే పూర్తి చేసి, లోటు పాట్లను సవరించి.. ఆదాయం పెంచుకొనేలా చర్యలు చేపట్టాల్సి ఉంది.

అడుగడుగునా అక్రమాలే..

పట్టణంలో 31వ వార్డులు ఉండగా 65 వేల మంది వరకు జనాభా ఉన్నారు. 16,300 అసెస్‌మెంట్‌లు ఉన్నాయి. ఆస్తి పన్ను ముదింపు సర్వే పూర్తయితే పురపాలక సంఘానికి రూ.2 కోట్లకు పైగా ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయి. పట్టణంలో ఆస్తి పన్ను నమోదు కాని, పన్ను తక్కువగా నమోదైన గృహాలు, గృహ నిర్మాణం కోసం అనుమతులు తీసుకొని కమర్షియల్‌గా నిర్వహిస్తున్న దుకాణాలను, కొత్తగా పై అంతస్తు నిర్మించిన భవనాలను సర్వేలో గుర్తిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ ఆనంద్ కుమార్ తెలిపారు.

కౌలుకు రెక్కలు

(5వ పేజీ తరువాయి)

ఉండవచ్చని వ్యవసాయశాఖ కూడా అంచనా వేసింది.

మిర్చికి రూ.20 వేల లోపే.. పత్తి అంతంతే..

మిరప సాగు చేసే పొలాలకు కౌలు గత ఏడాది కంటే ఎకరాకు రూ.10 నుంచి 12 వేల వరకు తగ్గింది. గత ఏడాది మిరప సాగు చేసిన రైతులు ధర లేక నష్టపోయారు. దీంతో మిర్చి భూములకు ఎకరాకు రూ.18 వేల నుంచి రూ.20 వేల లోపే కౌలు ఉందని రైతులు చెబుతున్నారు. ఇక పత్తి సాగు చేసే పొలాలకు కౌలు అంతంతమాత్రంగానే ఉంది. అధిక వర్షాలు, గులాబి పురుగు, వైరస్ తెగుళ్లతో దిగుబడులు తగ్గి మూడేళ్లుగా పత్తి సాగు చేసిన రైతులు దారుణంగా నష్టపోయారు. ఈ పరిస్థితుల్లో పత్తి, మిరప సాగుకు ఆసక్తి చూపకపోవడంతో కౌలు తగ్గిందని రైతులు చెప్తున్నారు. మిర్చి, పత్తి భూముల్లో ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు. పొగాకు సాగుకు క్రాప్ హాలిడే ప్రకటించారు. ఈ ప్రభావం మెట్ట భూములపై పడింది.

సకాలంలో కౌలు కార్డులు అందేనా?

ఈ ఏడాది కౌలు రైతుల సంఖ్య పెరగనున్నది. వారికి గుర్తింపు కార్డులు అందించే ప్రక్రియ నామమాత్రంగా ఉంది. 66 వేల మంది కౌలు కార్డులు పంపిణీ లక్ష్యం అని వ్యవసాయ శాఖ ప్రకటించినా ఆ స్థాయిలో క్షేత్రస్థాయిలో అధికారులు స్పందించడంలేదన్న విమర్శలున్నాయి. పొలాలను కౌలుకు తీసుకున్న రైతులు పెట్టుబడులకు రుణాల కోసం ఎదురుచూస్తున్నారు.

ఆటోనగర్.. అడియాసేనా?

(5వ పేజీ తరువాయి)

ఐదు ఎకరాల్లో ఆటోనగర్‌ను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత వైసీపీ హయాంలో ఇక్కడ వైసీపీ అనుచరులకు స్థలాలు కేటాయించడం, అర్హుల పేర్లను తొలగించడంతో గందరగోళ పరిస్థితి ఎదురైంది. అయినా ఇక్కడ ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు. దీంతో పట్టణంలోని ప్రధాన రహదారుల మార్జిన్లే మెకానిక్ షెడ్లుగా మారాయి.

● **పొన్నూరు టౌన్:** పొన్నూరులో 270 మెకానిక్ షెడ్లు ఉండగా సుమారు 700 కుటుంబాలు ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. మెకానిక్ షెడ్లు ఆటోనగర్‌లో ఏర్పాటు చేసి, ఆ ప్రాంతానికి మార్చాలని పలుమార్లు ప్రయత్నాలు జరిగినా ఏదో ఒక ఆటంకం ఏర్పడుతూనే ఉంది. ప్రభుత్వ భూమి లభ్యత లేకపోవడం ఆటోనగర్ ఏర్పాటుకు ప్రధాన అవరోధంగా మారింది.



పొన్నూరు : రోడ్డు మార్జిన్లో వాహనాలు నిలిపి రిపేర్లు

● **రేపలె:** పట్టణంలో పదేళ్ల క్రితం ఆటోనగర్ డిమాండ్ తెరపైకి వచ్చింది. అయితే ఇప్పటికీ దాని ఏర్పాటు జరగలేదు. మెకానిక్‌లు, వెల్డర్లు 2 వేల మంది జీవనం కొనసాగిస్తున్నారు. అప్పట్లో 25 వరకు ఉన్న పరిశ్రమలు ఇప్పుడు 300కు పైగా చేరాయి. 1998 -99 ప్రాంతాల్లో నవభారత్ ఆటో నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పేరిట సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. పెనుమూడి ప్రాంతంలో దేవదాయ శాఖకు చెందిన పదెకరాలను సేకరించారు. ప్రభుత్వాలు మారుతున్నా ఆటో నగర్ ఏర్పాటుకు ఎటువంటి ప్రయత్నాలు జరగ లేదు. ప్రతిసారి నవభారత్ ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవిస్తున్నా ఫలితం లేకుండా పోతోంది.



రేపల్లె : పండ్లమార్కెట్ సమీపంలో రోడ్డుపైనే వాహనాలకు మరమ్మతులు

నిష్ఫలం.. సుజలం

● వైసీపీ నిర్లక్ష్యానికి నిలువుటద్దం ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్
● ఆరేళ్లుగా అసంపూర్తిగా భవనం ● 29 గ్రామాలకు శుద్ధ జలాల ప్రణాళిక

ఎన్టీఆర్ సుజల మంచి నీటి పథకం నిర్మాణం



పొన్నూరుటౌన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలకుల నిర్లక్ష్యానికి ఎన్టీఆర్ సుజల మదర్ ప్లాంట్ నిదర్శనంగా నిలుస్తోంది. పొన్నూరు మండలంలో 29 గ్రామాలకు శుద్ధ జలాలను అందించేందుకు పచ్చల తాటిపర్రు గ్రామంలో ఎన్టీఆర్ సుజల మదర్ ప్లాంట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 2018లో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ సుమారు రూ.4 కోట్ల వ్యయంతో ఈ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు సాధించి, నిర్మాణాలు ప్రారంభించారు. పొన్నూరు మండలంలో అత్యధిక గ్రామాల్లో భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నప్పటికి కాల క్రమేణ అవి ఉప్పు నీరుగా మారిపోయాయి. వేసవిలో తాగు నీటి ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజు ఒక్కో కుటుంబం రెండు 20 లీటర్ల క్యాన్లను వాటర్ ప్లాంట్‌ల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఈ లెక్కన ఒక్కో కుటుంబం సగటున నెలకు 60 క్యాన్లు.. 1,200 లీటర్ల నీటికి రూ.1,200కు తాగునీటికి ఖర్చు చేస్తోంది.

తాగు నీటి సమస్య పరిష్కారానికి ప్రణాళిక

ప్రజల తాగునీటి కష్టాలను తెలుసుకున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్.. ఎన్టీఆర్ సుజల మదర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి చౌక ధరకు తాగు నీరు అందించి సమస్యలకు చెక్ పెట్టాలని భావించారు. కొమ్మమూరు కెనాల్ ద్వారా పొన్నూరు చానల్‌లో ప్రవహించే నీటిని పచ్చల తాటిపర్రు గ్రామం వద్ద చెరువులో నిల్వ చేసి, అక్కడ నిర్మించే మదర్ ప్లాంట్‌లో నీటిని శుద్ధి చేసేలా పథకం నిర్మాణం చేపట్టారు. అందు కోసం పంప్ హౌస్ నిర్మాణం, సంపు, వాటర్ ఫిల్టర్‌లు, యంత్రాలు ఏర్పాటు చేసే షెడ్‌లను సైతం నిర్మించారు. శుద్ధి చేసిన నీటిని చిన్న చిన్న ట్యాంకర్‌ల ద్వారా 20లీటర్ల నీటిని రూ.2కే అందించేలా ప్రణాళిక రూపొందించారు.



ప్లాంట్‌లో మద్యం సీసాలు, పేక ముక్కలు

వైసీపీ పాలనలో నిర్లక్ష్యం..

పథకం దాదాపు 60 శాతం పూర్తయిన దశలో 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఈ పథకానికి గ్రహణం పట్టింది. వైసీపీ పాలకులు ఈ ప్లాంట్ నిర్మాణ పనులను పూర్తిగా నిలిపి వేయించడంతో ఆరేళ్లకు పైగా అసంపూర్తిగా మిగిలిపోయింది. అంతే కాకుండా ప్లాంట్‌లో ఏర్పాటు చేసిన మోటార్లు యంత్ర పరికరాలు కూడా నేడు కనిపించడం లేదు. ప్లాంట్ చుట్టూ పిచ్చి చెట్లు మొలచి అసాంఘిక శక్తులకు అడ్డాగా మారింది. ఆకతాయిలు ఈ ఖాళీ ప్లాంట్ వద్ద మద్యం సేవిస్తూ, జూదాలు నిర్వహిస్తున్నారు. దీంతో కోట్లాది రూపాయల ప్రజా ధనం నిరుపయోగంగా మారడమే కాకుండా.. ప్రజల తాగు నీటి కష్టాలు పెరిగిపోతున్నాయి. ప్రస్తుత పాలకులు ఈ పథకం పూర్తి చేస్తే 29 గ్రామాల తాగునీటి అవసరాలు తీరుతాయని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేటితో ముగియనున్న..

ఏఐ ఫర్ ఆంధ్ర పోలీస్ హ్యాకథాన్



హ్యాకథాన్‌లో పాల్గొన్న సాంకేతిక నిపుణులు

● హాజరు కానున్న హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా
● 36 గంటలు సాగిన సాంకేతిక అన్వేషణ

గుంటూరు (విద్య) జూన్ 28 (ఆంధ్రజ్యోతి): నేర పరిశోధనలో కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్)ను ఉపయోగించి మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పోలీస్ విభాగం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఏఐ ఫర్ ఆంధ్ర పోలీస్ హ్యాకథాన్ నేటితో ముగియనుంది. దాదాపు 36 గంటల పాటు నిర్విరామంగా సాగిన సాంకేతిక అన్వేషణలో భారీ సంఖ్యలో ఏఐ నిపుణులు ప్రతినిధులు పాల్గొన్నారు. గుంటూరు సమీపంలోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన తొలిరోజు కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఏఐ నిపుణులతో ముఖాముఖి మాట్లాడి.. ప్రజా రక్షణ కోసం అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హ్యాకథాన్ కార్యక్రమానికి 160 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏజెంట్స్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 60 మందిని ఎంపిక చేసి హ్యాకథాన్ పోటీల్లో పాల్గొనే అవకాశం పోలీసు శాఖ కల్పించింది. ఏఐ సాంకేతిక నిపుణులు గ్రూపులుగా ఏర్పడి.. పోలీస్ శాఖ ఇచ్చిన లక్ష్యాలను, సమస్యలను సాంకేతిక నైపుణ్యంతో పరిష్కరించేందుకు కృషి చేశారు. నేర పరిశోధన, నిందితుల గుర్తింపు, ఆధారాలు సేకరణ, డిజిటల్ మోసాలను అరికట్టడమే లక్ష్యంగా ఏఐ నిపుణులు అన్వేషణ సాగించారు. చివరి రోజు సమస్యలకు పరిష్కారం కనిపెట్టిన సాంకేతిక నిపుణులకు బహుమతుల ప్రదానంతో పాటు.. వారు అందించిన నైపుణ్యాలను నేర పరిశోధనలకు వినియోగించేలా పోలీస్ విభాగం కార్యాచరణ సిద్ధం చేయనుంది. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం అయితే దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఇటువంటి సాంకేతిక నైపుణ్యాలను వినియోగించుకొని ప్రజలకు మెరుగైన రక్షణ, భద్రత కల్పించే అవకాశం ఉంటుందని పోలీసుశాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఆదివారం ముగింపు వేడుకలను అట్టహాసంగా నిర్వహించనున్నారు. హ్యాకథాన్ నిర్వహణ ఏర్పాట్లను ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ నార్నె శ్రీనివాసరావు, ఇన్నోవేషన్ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎంవీపీ చంద్రశేఖరరావు తదితరులు పర్యవేక్షించారు.

డీసీసీబీకి త్వరలో...

నూతన సీఈవో!

● ప్రతిపాదించిన చైర్మన్ మక్కెన
● అధికారులూ సమయపాలన పాటించాలంటూ సర్క్యులర్

గుంటూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ నూతన సీఈవో కోసం బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ మేరకు ఇటీవల విజయవాడ కేంద్రంగా జరిగిన ఆప్కాబ్ రాష్ట్ర స్థాయి సమావేశంలో చైర్మన్‌కు, ఉన్నతాధికారులకు కూడా కొత్త సీఈవో కోసం ప్రతిపాదించినట్లు తెలిసింది. ప్రస్తుతం సీఈవోగా వ్యవహరిస్తున్న కృష్ణవేణి పదవీ కాలం పొడిగింపునకు ఆయన విముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. సీఈవోగా వ్యవహరించేందుకు గుంటూరు డీసీసీబీలో అర్హులైన ఏజీఎంలు ఉన్నప్పటికీ ఆయన ఇక్కడ ఎవరికీ అవకాశం కల్పించేందుకు ఆసక్తిగా లేరని తెలిసింది. కొత్తగా వారినే సీఈవోగా నియమించి, బదిలీపై పంపించాలని కోరినట్లు సమాచారం. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో డీసీసీబీలో రూ.కోట్లల్లో అవకతవకలు జరగడంతో పాటు అక్రమ రుణాలు వ్యవహారం రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చైర్మన్‌గా మక్కెన మల్లికార్జునరావు బాధ్యతలు తీసుకున్నాక కార్యాలయంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కార్యాలయ జమ, ఖర్చులతో పాటు ఉద్యోగులు, అధికారులు హాజరుపై కూడా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఉద్యోగులతో పాటు అధికారులూ సమయపాలన పాటించాలని ఆదేశిస్తూ ప్రత్యేక సర్క్యులర్ జారీ చేశారు. లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఖర్చులను కూడా సాధ్యమైనంత మేరా తగ్గించుకోవాలని కోరారు. బ్యాంకు బ్రాంచీలలో ఆకస్మిక తనిఖీలు కూడా చేస్తామని అధికారులకు తెలిపారు.



సీటీ శాఖలో బదిలీలకు రంగం సిద్ధం

● జాబితా సిద్ధం చేసిన అధికారులు ● జూలై 4 వరకు గడువు పొడిగింపు

గుంటూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధమైంది. నిషేధిత గడువు సమీపిస్తుండటంతో అధికారులు గుంటూరు జోన్ పరిధిలోని గుంటూరు-1, గుంటూరు-2, నెల్లూరు డివిజన్‌ల ఉద్యోగుల బదిలీలకు పెద్ద ఎత్తున కసరత్తు చేశారు. గుంటూరు నోడల్ జేసీ శ్రీలక్ష్మి నేతృత్వంలో గుంటూరు-2 జాయింట్ కమిషనర్ గీతామాధురి, నెల్లూరు జేసీ రవీంద్రనాథ్‌రెడ్డి కమిటీగా ఏర్పడి ఉద్యోగుల బదిలీల జాబితాను సిద్ధం చేసినట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా బదిలీల కసరత్తు పూర్తి స్థాయిలో జరగలేదన్న కారణంతో బదిలీల గడువును జూలై 4 వరకు పొడిగిస్తూ శనివారం రాత్రి ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు జోన్ పరిధిలో నాలుగు డీసీటీవో పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెబుతున్నారు. అలానే 11 జీఎస్‌టీవో పోస్టులకు సంబంధించి పదోన్నతులు కల్పించాల్సి ఉందని, బదిలీలపై ఆర్‌వో కార్యాలయాల నుంచి, ఇతర డివిజన్‌ల నుంచి అర్హులైన జీఎస్‌టీవోలు రావాల్సి ఉండగా, మరో ఐదుగురికి పదోన్నతి కల్పించాల్సి ఉంటుందని చెబుతున్నారు. వీటిపై పలువురు ఉద్యోగులు ఆశలు పెట్టుకున్నారు.



వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం

రీజినల్ కార్యాలయాల పేరుతో దూరంగా..

గత వైసీపీ ప్రభుత్వంలో సంస్కరణల పేరుతో వాణిజ్య పన్నుల శాఖలో రీజినల్ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. అయితే రాష్ట్రంలో నాలుగు జోన్‌లుండగా మూడు జోన్‌లు మాత్రమే ఏర్పాటు చేయడంతో ఉద్యోగుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఫలితంగా అనేక మంది ఉద్యోగులు విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ కేంద్రాలుగా ఏర్పాటు చేసిన కార్యాలయాలకు గుంటూరు జోన్ పరిధిలోని ఉద్యోగులు బదిలీలపై వెళ్లాల్సి వచ్చింది. తాజా బదిలీల్లోనైనా ఆర్‌వో కార్యాలయాలకు వెళ్లిన ఉద్యోగులు తిరిగి సొంత డివిజన్‌లకు రావచ్చన్న ఆశల్లో ఉన్నారు. బదిలీల్లో తాము కోరుకున్న స్థానాలకు వచ్చేందుకు ఉద్యోగులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.



నగరంలో పంట కాల్వల్లో పూడిక తీత

మరమ్మతులు ముమ్మరం

రూ.4 కోట్లతో డ్రెయిన్‌లు, కాల్వల పనులు

చివరి భూములకూ సాగునీరు అందిస్తాం

కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు

రేపల్లె, జూన్ 28(ఆంధ్రజ్యోతి): తీర ప్రాంతంలో ఖరీఫ్ సీజన్‌కు చివరి భూముల వరకు సాగు నీరు అందించేందుకు కాల్వలు, డ్రెయిన్‌ల మరమ్మతులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో ఎక్కడికక్కడ డ్రెయిన్‌లు, పంట కాల్వలు, సైడ్ చానల్స్ పూడుకుపోయి.. విపరీతంగా గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. దీంతో ఆయకట్టు చివరి భూముల వరకు సాగు నీరు అందించే పరిస్థితి లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం కాల్వలు, డ్రెయిన్ల మరమ్మతుల కోసం రూ.4 కోట్లు నిధులు మంజూరు చేసింది. నీటి సంఘాల ఆధ్వర్యంలో రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లోని కాల్వల పూడికతీత పనులు జోరుగా కొనసాగుతున్నాయి. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సాగునీటి కాల్వల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించారు. నిధులు మంజూరు చేయించడంతో పాటు ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అధికారులతో సమీక్షిస్తూ వేగవంతం చేస్తున్నారు. ఈ ఏడాది నియోజకవర్గంలోని 1.20 లక్షల ఎకరాలకు పూర్తిస్థాయిలో సాగు నీరు అందించేందుకు ప్రయత్నిస్తున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు ఎప్పటికప్పుడు పనులను పరిశీలిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ నాటికి పూర్తిస్థాయిలో కాల్వల అభివృద్ధి పనులు పూర్తి చేసి, రైతులకు సమృద్ధిగా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.



కోతకు గురైన మెయిన్ కెనాల్ కట్టను ఇసుక బస్తాలతో బలపరుస్తున్న సిబ్బంది

చిలకలూరిపేటలో రేపు జాబ్ మేళా

చిలకలూరిపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 30న ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్థానిక మోడరన్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కళాశాల డైరెక్టర్ చేబ్రోలు మహేష్ శనివారం తెలిపారు. 10 కంపెనీల వారు జాబ్ మేళాలో పాల్గొంటారని చెప్పారు. చిలకలూరిపేట, పరిసర ప్రాంత యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18-40 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు బయోడేటా, ఆధార్ నకలు, పాస్‌పోర్ట్ ఫొటో, ధ్రువీకరణ పత్రాలతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

30న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

చిలకలూరిపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఈనెల 30వ తేదీన ఉదయం 11 గంటలకు చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కౌన్సిల్ హాల్లో జరుగుతుందని చైర్మన్ షేక్ రఫాని శనివారం తెలిపారు. సమావేశంలో అజెండాలో పొందుపరిచిన 37 అంశాలపై చర్చిస్తామని పేర్కొన్నారు. కౌన్సిల్ సభ్యులు సమావేశానికి హాజరు కావాలని కోరారు.

ఒకటిన చేపలచెరువు వేలం

వయ్యకల్లు(శావల్యాపురం), జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వయ్యకల్లు గ్రామంలో ఉన్న ఊరచెరువులో చేపల పెంపకానికి సంబంధించిన బహిరంగ వేలంను జూలై ఒకటిన నిర్వహించనున్నట్లు ఈవోపీఆర్డీ పొట్టిపాలెం సుగుణ శనివారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ వేలంపాటలో పాల్గొనదలచినవారు ముందుగా రూ.25వేలు డిపా జిట్‌గా చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని, పాట ముగిసిన వెంటనే అధికారుల సమక్షంలో మొత్తం నగదును చెల్లించాలన్నారు. ఆసక్తి కలిగిన వారు వేలంపాటలో పాల్గొని సద్వినియోగించుకోవాలన్నారు. ఆమెతో పాటు పంచాయతీ కార్యదర్శులు చింతా శ్రీనివాసరావు, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

పొలాల రోడ్లు అభివృద్ధి


పొలాలకు వెళ్లే రహదారికి మరమ్మతులు

బొల్లాపల్లి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పేరూరుపాడు గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచనల మేరకు ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కృషితో పొలాలకు వెళ్లే గ్రావెల్ రోడ్డు నిర్మాణం శనివారం చేపట్టారు. గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా అధ్వానంగా ఉన్న గ్రావెల్ రోడ్ల పనులను శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బొప్పూడి శ్రీనివాస్, కాసరగడ్డ హనుమంతరావు, గంగినేని రమణయ్య, కాట్ల వెంకటేశ్వర్లు, పోకా శ్రీనివాసరావు, కాట్ల రమణయ్య, పోకా సుబ్బారావు, పిట్టల చిన గోవిందు, మందగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట ఏడీఏగా శ్రీనివాసరావు



నరసరావుపేట రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): నరసరావు పేట వ్యవసాయ శాఖ సంచాలకుడిగా కేవీ శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. బాపట్ల ఎంఎస్‌టీఎల్ నుంచి శ్రీనివాసరావు నరసరావుపేటకు బదిలీ అయ్యారు. శనివారం నరసరావుపేట వ్యవసాయ శాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసినటువంటి ఏడీఏ వీ మస్తానమ్మ పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయానికి రిపోర్ట్ చేశారు.

డ్రగ్స్ రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్టు

చిలకలూరిపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): బెంగళూరు నుంచి గుంటూరుకు అక్రమంగా డ్రగ్స్ రవాణా చేస్తున్న ఇద్దరిని చిలకలూరిపేట రూరల్ సీఐ బి.సుబ్బనాయుడు శనివారం అరెస్టు చేశారు. వారి నుంచి 25 గ్రాముల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నిందితులు ఇద్దరు గుంటూరుకు చెందిన వారు. వారిని చల్లా గోపి (23), షేక్ ఫారుక్ (29)గా గుర్తించారు. వారిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు పంపినట్లు రూరల్ సీఐ బి.సుబ్బనాయుడు తెలిపారు.

పొగాకు నియంత్రణపై వ్యాసరచన పోటీలు

యడ్లపాడు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పొగాకు వినియోగం.. నియంత్రణ అనే అంశంపై పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీల్లో అన్ని తరగతులకు చెందిన సుమారు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు ప్రశంసాపత్రంతోపాటు, స్కూల్ బ్యాగులు అందించి అభినందించారు. కార్యక్రమంలో పున్నారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

వినుకొండటౌన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విద్యానగర్‌లో గల మండల ప్రాథమిక పాఠశాలలో వాసవీక్లబ్ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు గుర్రం బాల సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ జోన్ చైర్మన్ చిలంకూరి కోటేశ్వరరావు, యూత్ సెక్రటరీ దేసు వెంకటహరికుమార్, ట్రెజరర్ గ్రంథిశిలా బ్రహ్మం, టంగుటూరి వీరబ్రహ్మం, గజవల్లి వెంకటసుబ్బయ్య, హెచ్ఎం ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల సభ్యులకు వేగంగా సేవలు

● మెప్మా ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

వినుకొండ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): డ్వాక్రా సంఘాల్లోని సభ్యులకు సేవలు వేగవంతంగా అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం డిజిటల్ విధానాన్ని అమలు చేయడం హర్షణీయమని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని మెప్మా ఆర్పీలకు ట్యాబ్‌లను అందజేశారు. అనంతరం జీవీ మాట్లాడుతూ సంఘంలోని మహిళలు ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. మహిళా సంఘాలను ఆన్‌లైన్‌లో పొందుపరుచుటకు ప్రభుత్వం ట్యాబ్‌లు అందజేస్తుందన్నారు. గతంలో మహిళలు అడుగు బయట పెట్టాలంటే భయపడే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన సంస్కరణల వల్ల నేడు మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఆర్పీలు గతంలో అన్ని మ్యానువల్‌గా పనిచేసేవారని ఇప్పుడు ట్యాబ్‌ల ద్వారా డిజిటలలైజేషన్ అవుతుందన్నారు. డ్వాక్రాసంఘాల సభ్యుల పని వేగంగా, సులభంగా మారుతుందన్నారు. ప్రతి ఇంట్లో ఒక ఎంటర్‌ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, మున్సిపల్ చైర్‌పర్సన్ సతీమణి షకీలాబేగం, ఎస్ఐ షమీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.


ఆర్పీలకు ట్యాబ్‌లను అందజేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

మున్సిపల్ సమావేశంలో 26 అంశాలపై తీర్మానం

వినుకొండటౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి అధ్యక్షతన మున్సిపల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో మొత్తం 22 అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశం ముగిసే సమయంలో మున్సిపల్ కమిషనర్ మరో నాలుగు అంశాలను ఎజెండాలో ప్రవేశపెట్టడంపై మున్సిపల్ వైస్ చైర్మన్‌లు గాబ్రియేలు, రాజేష్‌లు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద సదావర్తి సంఘానికి ఏర్పాటు చేసిన స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న కాంప్లెక్స్‌ను కోర్టు తీర్పు వచ్చే వరకు ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వరాదని సభ్యులు చైర్మన్‌కు సూచించారు. ఈ అంశంపై ఆయన సభ్యుల కోరిక మేరకు సభలో ప్రవేశపెట్టిన అంశాన్ని రద్దు చేశారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పనులపై కౌన్సిలర్ గంటా కాలేషా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎవరుపడితే వారు తమ పలుకుబడిని ఉపయోగించి పనులను దక్కించుకొని చేస్తారని, గతంలో ఈ సంప్రదాయం లేదని, ఇప్పుడైనా ఆ సంప్రదాయానికి స్వస్తి పలకాలన్నారు. సభ ముగిసే సమయంలో వైసీపీ కౌన్సిలర్లు పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులతో పాటు సభలో ప్రవేశపెట్టే పలు అంశాలపై ముక్తకంఠంతో వారంతా వ్యతిరేకించారు. అందరూ సానుకూలంగా ఒక తాటిపైకి వస్తే సభ్యుల ఆమోదం మేరకే పనులు ఆమోదించడం జరుగుతుందని కౌన్సిలర్లకు చైర్మన్ సమాధానం చెప్పడంతో వారంతా శాంతించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు మేలురకపు విత్తనాలు ఎంపిక చేసుకోవాలి

● జిల్లా ఉద్యానశాఖ అధికారి వెంకట్రావు

నరసరావుపేట రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలో రైతులందరూ మేలు రకపు సంకర జాతి మిరప విత్తనాలు ఎంపిక చేసుకోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి వెంకట్రావు తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో మిరపపంటపై పల్నాడు జిల్లాలోని గ్రామ ఉద్యాన సహాయకులకు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వెంకట్రావు హాజరై మాట్లాడుతూ రైతులు మిరప పంటను సాగు చేయడంలో మేలు రకపు సంకర జాతి విత్తనాలను ఉపయోగించాలని, భూమిలో కర్బన శాతం పెంచే విధంగా జీలుగ, జనుము విత్తనాలను, పశువుల ఎరువును వేయాలని నేలను లోతుగా దున్నటం వల్ల చీడపీడలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త నగేష్ హాజరై పల్నాడు జిల్లాలో సాగు చేయడానికి అనువైన మిరప రకాలను గురించి వివరించారు. జిల్లా కోఆర్డినేటర్ డిజిటల్ గ్రీన్ మస్తాన్ వలి ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ మిరప సాగు చేసే రైతులు ఈ మిర్చి యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారులు, సహాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి ఐ వెంకట్రావు

ఘనవ్యర్థాల నిర్వహణతోనే పంచాయతీలకు ఆదాయం

శావల్యాపురం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): చెత్తసేకరణ కేంద్రాల వద్ద ఘనవ్యర్థాల నిర్వహణ సక్రమంగా జరిగినపుడే పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని ఈవోపీఆర్డీ పొట్టిపాలెం సుగుణ అన్నారు. నియోజకవర్గంలోని వినుకొండ, శావల్యాపురం, నూజెండ్ల మండలాల్లోని ఈవోపీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులకు శావల్యాపురంలోని లోకల్ శిక్షణ కేంద్రాల్లో ఓరియెంటేషన్, సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. పంచాయతీల్లో అమలు చేయాల్సిన పారిశుధ్య కార్యక్రమాలు, ఇంటింటికీ చెత్తసేకరణ, ఐవీఆర్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన, వర్మి కంపోస్ట్ ఎరువుల విక్రయాలకు సంబంధించిన వివరాల నమోదు తదితర అంశాల గురించి ఈవోపీఆర్డీలు సుగుణ సుందర్‌రెడ్డి, షేక్ రబ్బానీలు పంచాయతీ కార్యదర్శులకు వివరించారు. వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు క్లాప్ మిత్రలను నియమించుకొని ట్రై సైకిళ్లను ఏర్పాటు చేసుకొని ఇంటింటికీ చెత్తసేకరణ సజావుగా జరిగేలా చూడాలన్నారు. పారిశుధ్యం మెరుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారించిందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని, లేకపోతే చర్యలు తప్పవన్నారు. గ్రామ సర్పంచ్ చెన్నమ్మ, కార్యదర్శి యాకోబు పాల్గొన్నారు.


మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు

ఈపూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరు గంజాయి తదితర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డీ వెంకటేశ్వర్లు అన్నారు. ఈపూరులో సారాయి, గంజాయి, డ్రగ్స్ వల్ల కలిగే దుష్ఫలితాల గురించి అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. గుంటూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాసులు, గుంటూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్ రవికుమార్‌రెడ్డి, పల్నాడు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ కే మణికంఠ ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలలో పాల్గొన్న వారు వినుకొండ, కారంపూడి రహదారి వెంబడి మనవహారంగా ఏర్పడి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేసి తమ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

నరసరావుపేట టౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని శనివారం నరరావుపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో నరసరావుపేట శ్రీ సర్వేపల్లి బ్రాహ్మణ ఉద్యోగ సేవాసమితి ఆధ్వర్యంలో బాలింతలకు, వారి సహాయకులకు రొట్టె, అరటిపండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు ధర్మవరపు విజయకుమార్, కార్యదర్శి టీ సత్యనారాయణ, లక్ష్మీనారాయణబాబు, సుబ్బారావు, సూరిబాబు, వెంకటేశ్వర్లు, నెహ్రూ, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సేవా సమితి సభ్యులు

చిలకలూరిపేటలో ఘన నివాళి

చిలకలూరిపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మేదస్సు, జ్ఞానం, పరిపాలనా దక్షత, బహుభాషా కోవిదత్వంతో రాజకీయ రంగంలో తాను అలంకరించిన ప్రతి పదవికి కీర్తి తెచ్చిన ఘనుడు మన తెలుగు బిడ్డ పీవీ అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ శనివారం అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగాంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఎస్‌బీఐలో విద్యార్థులకు ఖాతా

బొల్లాపల్లి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): స్థానిక బొల్లాపల్లి జడ్పీ హైస్కూల్లో స్టేట్ బ్యాంకు ఆధ్వర్యంలో శనివారం 50మంది విద్యార్థులకు బ్యాంకు ఖాతాలను ఓపెన్ చేశారు. విద్యార్థుల ఎకౌంట్ ఓపెనింగ్ పత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ శ్రీనివాసరావు బ్యాంక్ సిబ్బందికి అందజేశారు. అనంతరం 50 మంది విద్యార్థులకు అకౌంట్ ఓపెనింగ్ చేశారు. ప్రతి విద్యార్థి బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని, ప్రభుత్వం అందించే రాయితీలను ఎకౌంట్‌లో జమ చేస్తారన్నారు. కార్యక్రమంలో అంకారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలను శుభ్రంగా ఉంచాలి

● డీఎల్‌పీవో లక్ష్మణరావు

నూజెండ్ల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని డీఎల్‌పీవో లక్ష్మణరావు అన్నారు. మండలంలోని ఐనవోలు గ్రామంలో శనివారం పర్యటించి గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ సక్రమంగా జరగాల న్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి క్లాప్ మిత్రలకు అందజేయాలని గ్రామస్థులకు సూచించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ఎస్‌కే రబ్బానీ, పంచాయతీ కార్యదర్శులు వెంకటరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం

నరసరావుపేట రూరల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట వాస్తవ్యులు మేదరమెట్ల అంజమ్మ, మస్తాన్ రావు (ఎంఎం) విద్యాసంస్థల చైర్మన్ శేషగిరి ధర్మపత్ని అనంతలక్ష్మి ఇస్సపాలెం గ్రామం నందు ఉన్న మహంకాళీ అమ్మవారి ఆలయ నూతన నిర్మాణం నిమిత్తం రూ.3 లక్షల చెక్కును ఆలయ కార్యనిర్వహణ అధికారి నలబోతు మాధవీదేవికి శనివారం అందజేశారు. శనివారం ఆలయంలో అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో దాతలు పాల్గొన్నారు. అనంతరం దాతలకు ఆలయ అర్చకులు, అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.


విరాళం అందజేస్తున్న దాతలు

తుంగపాడు వాసికి డాక్టరేట్ ప్రదానం


డాక్టరేట్ అందుకుంటున్న ఏనుగంటి వెంకట కృష్ణారావు

రొంపిచర్ల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంగపాడు గ్రామానికి చెందిన ఏనుగంటి వెంకట కృష్ణారావుకు చెన్నైలో శనివారం డాక్టరేట్ అందజేశారు. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ వారు భారతీయ విద్యాభవన్‌లో డాక్టరేట్ అందజేశారు. దివ్యాంగులకు వివిధ రకాల సేవలు అందించినందుకు ఆయనకు ఈ గౌరవం దక్కింది. నరసరావుపేటలో మహాత్మాగాంధీ వృద్ధాశ్రమం నడపటంతో పాటు పేద విద్యార్థులకు చదువుకోవటానికి ఆర్థికసాయం అందజేస్తూ మూడు చక్రాల సైకిళ్లను, బ్యాటరీ వాహనాలను దివ్యాంగులకు ఇప్పించటంలో ఆయన సాయం చేస్తుంటారు.

పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ సిబ్బందికి శిక్షణ


శిక్షణలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రవి

నరసరావుపేట లీగల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి), పట్టణంలోని పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో శనివారం పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ సిబ్బందికి 65 మంది ఆరోగ్య కార్యకర్తలకు డ్యూటీ చార్ట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ రవి మాట్లాడుతూ నీళ్ల ద్వారా, దోమల ద్వారా వచ్చే వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వారికి కేటాయించిన ప్రాంతంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధులు సంభవిస్తే తక్షణమే పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశాలు, ఎంఎల్‌హెచ్‌పీలు వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. డీఎంవో రత్నాకర్ మాట్లాడుతూ మలేరియా, డెంగీ, చికెన్ గున్యా విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

వైఎస్ షర్మిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

వినుకొండటౌన్, జూన్ 28, (ఆంధ్రజ్యోతి) రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినుకొండ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైస్ షర్మిలపై ఓ న్యూస్ డిబేట్‌లో అనుచితంగా వ్యాఖ్యలు చేసిన పంచి ప్రభాకర్, విజయసాధూలపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సీఐ శోభన్‌బాబుకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నాగూర్ బాషా, బత్తుల శ్రీనివాసరావు, కేఎం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావంతులుగా తీర్చిదిద్దటమే సంస్థ లక్ష్యం

నాదెండ్ల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పేద కుటుంబాలతో పాటు తల్లిదండ్రులు లేని పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దటమే తమ సంస్థ లక్ష్యమని విద్యా మిత్రమండలి అధ్యక్షురాలు మర్రి లలితమ్మ అన్నారు. కనపర్రు గ్రామ సమీపంలో గల షైనంపాడులో గల నైస్ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను, పెన్నుల కిట్లు, పండ్లను పంపిణీ చేశారు. యడ్లపాడు మండలం తిమ్మాపురంనకు చెందిన అత్తోట రామారావు కుటుంబ సభ్యులు సహకారంతో "విద్యార్థులకు వీటిని అందజేశారు.

8వార్డు అధ్యక్షుడిగా ఏడుకొండలు

వినుకొండ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): వినుకొండ పట్టణ 8వార్డు అధ్యక్షుడిగా చీర్ల ఏడుకొండలును పార్టీ నాయకులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ ఆదేశాల మేరకు 8వ వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడుకొండలను ఎంపిక చేయడంపై పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఏకగ్రీవంగా ఎంపిక చేసిన పట్టణ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, పార్టీ నాయకులు పువ్వాడ కృష్ణ, గట్టుపల్లి శ్రీనివాసరావుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

● డీఆర్‌వో కే మురళీ


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న డీఆర్‌వో కే మురళీ

నరసరావుపేట టౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సంబంధిత శాఖలకు అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కే మురళి ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ పీ అరుణ్‌బాబు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా శనివారం నాడు ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో 20 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన వర్గాలు వారి సమస్యల కోసం ప్రత్యేకంగా చొరవ తీసుకొని ప్రతి నెల నాలుగో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుదలకు సహకరించాలి

● శావల్యాపురం ఎంపీడీవో సీతారామయ్య

కారుమంచి(శావల్యాపురం), జూన్ 28(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలకు ప్రజలంతా తమవంతు సహకారాన్ని అందించాలని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య అన్నారు. మండలంలోని కారుమంచిలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను శనివారం ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఇంటింటికీ చెత్తసేకరణ, సేకరించిన చెత్తను చెత్తసేకరణ కేంద్రాలకు తరలింపు, ఘనవ్యర్థాల నిర్వహణ, వర్మికంపోస్ట్ ఎరువుల తయారీ, ఎరువులు, ప్లాస్టిక్ బాటిళ్ల విక్రయం తదితర అంశాలను పరిశీలించారు. ఘనవ్యర్థాల నిర్వహణ ద్వారా వర్మికంపోస్ట్ ఎరువులు తయారు చేసి విక్రయించాలని, ఎరువుల వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలని, నగదును పంచాయతీ ఖాతాల్లో జమ చేసి క్లాప్ మిత్రలకు జాప్యం చేయకుండా వేతనాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ గోపాళం శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీని తలపించేలా రాష్ట్రంలో పాలన

● మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

నరసరావుపేట టౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన ఎమర్జెన్సీని తలపించే విధంగా ఉందని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. శనివారం నరసరావుపేట క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రంలో ఫ్యాక్షనిజం నడుపుతున్న చంద్రబాబునాయుడు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల పక్షాన పోరాడుతుంటే ఆయనను అణగదొక్కాలని, వైసీపీ వాళ్లపై కేసులు పెట్టడం తప్ప ఈ ఏడాదికాలంలో ఇంకా ఏమైన జరిగిందా? అని ప్రశ్నించారు. నిన్నటి ఓటమి రేపటి గెలుపు కావాలని నమ్మిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి కాబట్టి బాధ్యతగల ప్రతిపక్ష నాయకుడిగా పోరాడుతున్నారని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, దాడులు చేసినా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు కొనసాగుతాయన్నారు.

గ్రామ ఉద్యాన సహాయకులకు ముగిసిన బదిలీ ప్రక్రియ

నరసరావుపేట రూరల్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయ ఆదేశాల మేరకు ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన గ్రామ ఉద్యాన సహాయకులకు శనివారం పట్టణంలోని మున్సిపల్ మీటింగ్ హాల్లో బదిలీ ప్రక్రియ నిర్వహించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ శాఖకు చెందిన మూడు జిల్లాల అధికారులు రవీంద్రబాబు, వెంకట్రావు, కలీంలు కౌన్సెలింగ్ నిర్వహించారు. 162 మంది గ్రామ ఉద్యాన సహాయకులు కార్యక్రమంలో పాల్గొని తమకు కావలసిన బదిలీ స్థానాలను ఎంచుకున్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

నూజెండ్ల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తలార్లపల్లి పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో పీ ఉమాదేవి శనివారం పరిశీలించారు. అనంతరం సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు రైతులను ప్రోత్సహించే విధంగా కూలీలకు ఉపాధి కల్పించే విధంగా ఉండాలన్నారు.